తెలుగు దినపత్రిక

ప్రభాత

jayabheridaily.com

# జయభేరి

సంపుటి : 01
సంచిక : 131

పేజీలు : 8
వెల : 4

మల్కాజిగిరి

ప్రజల పక్షాన అక్షర యజ్ఞం

మంగళవారం, 28-11-2023




ఏదీ తనంత తాను
నీ దరికి రాదు,
శోధించి
సాధించాలి,
అదే ధీరగుణం.

...శ్రీశ్రీ

## జయభేరి అక్షర తూటా



కెసిఆర్ ను గద్దె దింపాలంటే మోసం, దగా, కుట్ర అవినీతి,
అక్రమాలు, అని చెబుతున్నారు ప్రతిపక్ష పార్టీ నాయకులు...

60 ఏళ్ల కాంగ్రెస్ ఏం చేసిందో చెప్పాలి అని అంటున్నాడు
తెలంగాణ ముఖ్యమంత్రి కేసీఆర్...

ఇవన్నీ కాదు మార్పు కావాలి
తెలంగాణకు అంటుంది కాంగ్రెస్...

మరి తెలంగాణ ప్రజలు ఏమనుకుంటుందో...
ఎవరికి తెలుసు...
మీరు ఏమనుకుంటున్నారో మీకు మీరే
అనుకోని ఓటు వేయండి...

...కడారి శ్రీనివాస్
సీనియర్ జర్నలిస్ట్

మీ మాటల తూటాలను మాకు పంపండి...
మా 'జయభేరి అక్షర తుటా' తో జతవుతుంది.
+91 9391 544 889

‘జయభేరి’
కౌంటర్ విత్
కడారి కామెంట్స్



... 2 లో




## బుద్ధిలేని జనాలు సిగ్గులేని రాజకీయాలు

2 లో



## రానున్న రోజుల్లో మరింతగా

3 లో




# కాంగ్రెస్ కెసిఆర్ ఒక్కటే..

నా కుటుంబ సభ్యులారా అంటూ మొదలెట్టిన మోడీ ప్రసంగం ప్రజలందరినీ ఆకట్టుకుంది.. ఆర్టీసీ క్రాస్ రోడ్ నుంచి కాచిగూడ వరకు సాగిన జైత్ర యాత్ర అభిమానుల మధ్య కోలాహలంతో కొనసాగింది.. తెలంగాణ ప్రభుత్వం నీళ్లు నిధులు నియామకాలు అని ఏర్పాటైన 10 సంవత్సరాలలో ప్రజలకు కన్నీళ్లు మోసాలు నిరుద్యోగతనే పెంచింది అని ఎద్దేవ చేశారు...

## రాహుల్ కి కిషన్ లేఖ





**జయభేరి, హైదరాబాద్, నవంబర్ 27:**

కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీకి కేంద్రమంత్రి కిషన్ రెడ్డి బహిరంగ లేఖ రాశారు. తెలంగాణ ఉద్యమ ఉవ్వెత్తున ఎగిసిన సమయంలో.. మీ అమ్మగారైన శ్రీమతి సోనియా గాంధీ యూపీఏ చైర్పర్సన్గా ఉండి కూడా.. దాదాపు 1200మంది ఆత్మహత్య చేసుకున్నాక గానీ.. తెలంగాణ ఇవ్వలేదు. ఇది కాకుండా.. నాడు విద్యార్థి లోకం, ఉద్యోగ, ఉపాధ్యాయ సంఘాలు, తెలంగాణ ఉద్యమంలో కీలకపాత్ర పోషిస్తుంటే.. వారికి మద్దతు తెలపాల్సింది పోయి, రాష్ట్ర ఏర్పాటును తీవ్రంగా వ్యతిరేకించిన సీపీఎం, మజ్లిస్ పార్టీలతో మీరు జత కట్టారని కిషన్ రెడ్డి పేర్కొన్నారు. 1969లో జరిగిన తొలిదశ తెలంగాణ ఉద్యమంలో 369 మంది యువకిశోరాలను అత్యంత కిరాతకంగా తుపాకులతో కాల్చిచంపిన పార్టీ కాంగ్రెస్ కాదా? కిషన్ రెడ్డి ప్రశ్నించారు. తర్వాత 2009లోనూ తెలంగాణకు అనుకూలంగా డిసెంబర్ 9న ప్రకటన చేసి, ఆ తర్వాత 23వ తేదీన దీన్ని వెనక్కు తీసుకున్న సమయంలో ఇక్కడ రగిలిన మనసుల గురించి, ఆగిన గుండెల గురించి మీరు ఏనాడైనా ఆలోచించారా అని అన్నారు. అసలు డిసెంబర్ 23 నాటి మీ నిర్ణయంలో ఏదైనా శాస్త్రీయత కనిపించిందా..? లేక మజ్లిస్, సీపీఎం వంటి రాజకీయ మిత్రుల ఒత్తిడికి తలొగ్గారా? అని కిషన్ రెడ్డి ప్రశ్నించారు.తెలంగాణ విషయంలో మొదట్నుంచీ బీజేపీ ఓ స్పష్టమైన ఆలోచనతో ఉందని కిషన్ రెడ్డి అన్నారు. కాకినాడలో చేసిన ఒక ఓటు, రెండు రాష్ట్రాల తీర్మానం మొదలుకుని.. పార్లమెంటులో స్వర్గీయ సుష్మాస్వరాజ్ పలుమార్లు పార్లమెంటులో గొంతెత్తడంతో.. తెలంగాణ విషయంలో మీ మొద్దునిద్ర వదిలిందని దుయ్యబట్టారు. నాడు లోక్సభ వేదికగా సుష్మాస్వరాజ్ చేసిన చారిత్రక ప్రసంగం ఇంకా ప్రజల కళ్లముందు కదలాడుతోందని తెలిపారు.

## హైదరాబాద్ నుంచి డ్రిల్లింగ్ మిషన్

**ది కాకతీయ, డెహ్రాడూన్, నవంబర్ 27:**

ఉత్తరాఖండ్ రెస్క్యూ ఆపరేషన్ ఇంకా కొనసాగుతోంది. ఉత్తరాఖండ్లోని సొరంగంలో చిక్కుకున్న 41 మంది కార్మికులను మరికొన్ని గంటల్లో బయటకు తీసుకొచ్చే అవకాశాలున్నాయి. అమెరికన్ ఆగర్ డ్రిల్లింగ్ మిషన్ ద్వారా 800 మిల్లీ మీటర్ల వ్యాసం ఉన్న పైపులను 45 మీటర్ల మేర శిథిలాల గుండా సమాంతరంగా ప్రవేశపెట్టారు. గత రాత్రి స్టీల్ మెష్ పైపునకు అడ్డుపడడంతో పైపులైన్ను ప్రవేశపెట్టే ప్రక్రియ నిలిచిపోయింది. మెషన్ను గ్యాస్ కట్టర్లతో కట్ చేసి.. ఉదయానికి పూర్తిగా తొలిగించారు. ఇప్పుడు ఆఖరి పైపును శిథిలాల ద్వారా కార్మికులు ఉన్న చోటకు చేర్చారు. కార్మికులను బయటకు తీసుకొచ్చేందుకు ఎన్డీఆర్ఫ్ బృందం సిద్ధంగా ఉన్నారు. ఈ మేరకు వారు ముందే ట్రయల్ నిర్వహించారు. ఇది ఎంతో ఆసక్తికరంగా సాగింది. ప్రత్యేకంగా తయారు చేయించిన చక్రాల స్ట్రెచర్ను ఆక్సిజన్ కిట్తో పాటు కార్మికుడికి పంపనున్నారు. స్ట్రెచర్పై పడుకున్న కార్మికుడిని తాళ్ల సహాయంతో బయటకు లాగనున్నారు. ఒకరి తర్వాత ఒకరిని బయటకు చేర్చేలా ప్రణాళిక పూర్తి చేశారు. ఇందుకు విజయవంతంగా మాక్ డ్రిల్ నిర్వహించారు. ఇందుకోసం విదేశాల నుంచి నిపుణులతో పాటు అమెరికా నుంచి Augur Machine తెప్పించారు. కానీ ఆ మెషీన్ డ్రిల్లింగ్ చేస్తుండగానే విరిగిపోయింది. సొరంగంలోనే ఇరుక్కుపోయింది. ఇప్పుడు దాన్ని బయటకు తీసుకురావడమూ పెద్ద సవాలుగా మారిపోయింది. ఈ మెషీన్ని కట్ చేసేందుకు ఓ మెషీన్ అవసరమైంది. ఈ యంత్రాన్ని హైదరాబాద్ నుంచే తరలించారు. ప్లాస్మా కట్టర్ మెషీన్ ని ప్రత్యేకంగా హైదరాబాద్ నుంచి తెప్పించారు.

ఓ ఛార్టర్ ఫ్లైట్లో ఏపీలోని రాజమండ్రి ఎయిర్పోర్ట్ నుంచి డెహ్రాడూన్లోని జాలీగ్రాంట్ ఎయిర్పోర్ట్కి తరలించారు. అక్కడి నుంచే నేరుగా సిల్క్యారా సొరంగం వద్దకు తీసుకెళ్లారు. మైక్రో టన్నెలింగ్ ఎక్స్పర్ట్ క్రిస్ కూపర్ ఈ ఆపరేషన్ని పర్యవేక్షిస్తున్నారు. ఈ ప్లాస్మా కట్టర్ మెషీన్తో ఆగర్ మెషీన్ స్టీల్ని కట్ చేయనున్నారు. మరో 16 మీటర్ల మేర కట్ చేస్తే తప్ప ఆ మెషీన్ని పూర్తిగా సొరంగంలో నుంచి బయటకు తీసుకొచ్చే అవకాశం లేదని వెల్లడించారు. ఉత్తరాఖండ్ ముఖ్యమంత్రి పుష్కర్ సింగ్ ధామి కూడా ఈ ఆపరేషన్పై స్పందించారు. త్వరలోనే ఆగర్ మెషీన్ని బయటకు తీసుకొస్తామని వెల్లడించారు. ఆ తరవాతే మాన్యువల్ డ్రిల్లింగ్ మొదలవుతుందని వివరించారు. ప్లాస్మా మెషీన్ స్టీల్ని చాలా తొందరగా కట్ చేస్తుందని నిపుణులు చెబుతున్నారు. హైదరాబాద్ నుంచి ప్లాస్మా కట్టర్ మెషీన్ని తెప్పించాం. ఉదయం నుంచి అది పని చేస్తూనే ఉంది. చాలా వేగంగా ఈ పని కొనసాగుతోంది. 14 మీటర్ల మేర ఇంకా కట్ చేయాల్సి ఉంది. ఆగర్ మెషీన్ని కట్ చేసి బయటకు తొలగించాల్సి ఉంటుంది. త్వరలోనే ఇది పూర్తవుతుంది.

### బీఆర్ఎస్ మళ్లీ అధికారంలోకి వస్తే

## భూ మాఫియా చేస్తారు

- ప్రియాంకగాంధీ




**జయభేరి, యాదాద్రి భువనగిరి నవంబర్ 27**

బీఆర్ఎస్ ప్రభుత్వం మళ్లీ అధికారంలోకి వస్తే భూ మాఫియా చేస్తారని ప్రియాంకగాంధీ ఆరోపించారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా ఆమె ప్రజలనుద్దేశించి ప్రసంగించారు. ‘‘పదేళ్ల బీఆర్ఎస్ పాలనలో ప్రజా సమస్యలు, ఉద్యోగాలు, ధరల పెరుగుదలపై పట్టించుకోలేదు. తెలంగాణలోని పెద్ద నేతలు ఫామ్ హౌస్లో ఉంటూ విలాస జీవితాన్ని గడుపుతున్నారు. భువనగిరి ఎమ్మెల్యే ప్రజా సమస్యలపై ఎన్నడు నోరు మెదపలేదు. బీఆర్ఎస్ ప్రభుత్వం పైనుంచి కింది వరకు అంతా అవినీతిమయం. తెలంగాణలో బీఆర్ఎస్ నేతలు ధనవంతులు, ప్రజలు మాత్రం పేదలు. బీఆర్ఎస్ ప్రభుత్వం అధికారంలోకి వస్తే యువతకు ఉద్యోగాలు రావు.. ధరణి పేరుతో ఉన్న భూమిని గుంజుకుంటారు. తెలంగాణ అప్పులు ఇంకా పదిరెట్లు పెరుగుతాయి.’’ అని ప్రియాంక విమర్శించారు.

## రైతు బంధును నిలిపివేసిన ఈసీ


**జయభేరి, హైదరాబాద్ :**

తెలంగాణ ప్రభుత్వానికి ఎలక్షన్ కమిషన్ షాక్ ఇచ్చింది. రైతుబంధు నిధుల విడుదలకు ఇప్పటికే ఇచ్చిన అనుమతిని రద్దు చేసింది. ఎన్నికలు పూర్తయ్యే వరకు నిధులు విడుదల చేయొద్దని తాజాగా ఆదేశాలు జారీ చేసింది. ఎలక్షన్ కోడ్ నిబంధనలను మంత్రి హరీశ్ రావు ఉల్లంఘించడంతో ఈ నిర్ణయం తీసుకున్నట్లు సమాచారం. రాష్ట్ర ప్రభుత్వ ప్రతిష్టాత్మక పథకం రైతుబంధు విషయంలో రెండు రోజుల క్రితం ఈసీ సానుకూల నిర్ణయం వెలువరించింది. రైతుబంధు నిధులు విడుదల చేయడానికి అనుమతిచ్చింది. అయితే, అసెంబ్లీ ఎన్నికల కారణంగా రాష్ట్రంలో ఎలక్షన్ కోడ్ అమలులో ఉందని గుర్తుచేస్తూ.. రైతుబంధు నిధుల విడుదల అంశాన్ని ప్రచారంలో ప్రస్తావించ వద్దని షరతు విధించింది. ఈ పథకం పేరును ప్రస్తావిస్తూ ఎన్నికల్లో లబ్ది పొందే వ్యాఖ్యలు చేయొద్దని పేర్కొంది. ఈసీ అనుమతించడంతో ఈ నెల 28 నుంచి రైతుబంధు నిధుల విడుదలకు రాష్ట్ర ప్రభుత్వం ఏర్పాట్లు చేసింది. అయితే, ఈసీ ఆదేశాల కారణంగా నిధుల విడుదల మరింత ఆలస్యం కానుంది. ఎన్నికల కమిషన్ తాజా ఆదేశాలకు మంత్రి హరీశ్ రావు వ్యాఖ్యలే కారణమని తెలుస్తోంది. ఎన్నికల ప్రచారంలో భాగంగా మంత్రి హరీశ్ రావు రైతుబంధు నిధుల విడుదల అంశాన్ని ప్రస్తావించారు. మంత్రి మాటలను మీడియా ఆదివారం హైలెట్ చేసింది. దీనిపై ఫిర్యాదులు అందడంతో రైతుబంధు నిధులను ఆపేయాలంటూ ఆదేశాలు జారీ.



2 లో

## అర్బన్ లో ఓటింగ్ పై దృష్టి




2 లో

## లింక్, ఓటీపీ లేకుండానే డబ్బులు మాయం

jayabheridaily.com
ప్రభాత జయభేరి

▸▸ మొదటిపేజీ తరువాయి

## కాంగ్రెస్ కెసిఆర్ ఒక్కటే..

డబుల్ ఇంజన్ సర్కార్ తోనే తెలంగాణ సామాజిక సాధికారతను ఏర్పాటు చేసుకో వచ్చని ఆశ భావాన్ని వ్యక్తం చేస్తూ తెలంగాణలో కచ్చితంగా బిజెపి పార్టీని అధికారంలోకి తీసుకురావాలని పార్టీ అభిమానులకు ఆయన దిశా నిర్దేశాన్ని చేశారు... పదేపదే ఆయన ప్రసంగం కొనసాగినంత సేపు ప్రజల నుండి జై భారత మాత వందేమాతరం అంటూ నినాదాలతో మోదీ మంత్రాన్ని జపించారు అభిమానులు కార్యకర్తలు.. మూడు రోజులపాటు తెలంగాణ పర్యటన పూర్తిగా సక్సెస్ అయిందని చెప్పాలి.. నేటితో ఎన్నికల ప్రచారానికి తెలపడం ఉన్న నేపథ్యంలో దాదాపు అన్ని రాజకీయ పార్టీలు తెలంగాణలో ప్రచారాన్ని ముమ్మరం చేశాయి.. ఆర్టీసీ క్రాస్ రోడ్ నుంచి కాచిగూడ వరకు సాగిన బిజెపి యాత్రలో మోడీజీతో పాటు తెలంగాణ బిజెపి నాయకులు లక్ష్మణ్, బిజెపి రాష్ట్ర అధ్యక్షులు కిషన్ రెడ్డిలతో ప్రధానమంత్రి మోడీ యాత్ర కొనసాగింది.. తెలంగాణలో బిజెపి డబుల్ ఇంజన్ సర్కార్ తీసుకు వస్తే తెలంగాణ సంపదను ప్రజలకే పంచి ఇస్తామంటూ బీసీ ముఖ్యమంత్రిని చేసి తెలంగాణ ప్రజల సాధికారతను ఏర్పాటు చేస్తామని పునరుద్ఘాటించారు.. తెలంగాణ రాష్ట్రం ఏర్పాటైన దగ్గర నుంచి ప్రజలు నిరుద్యోగతను కన్నీళ్లను మోసాలను కుట్రలను ఎదుర్కొన్నారని ఆయన తెలుగులో చేసిన ప్రసంగం ఇప్పుడు తెలంగాణ ప్రజల్ని ఒకింత ఆలోచింపజేసేలా ఆయన ప్రసంగం పూర్తిగా కొనసాగింది.

## ఓటిపీ లేకుండానే డబ్బులు మాయం

దేశవ్యాప్తంగా సైబర్ మోసాల కేసులు పెరుగుతున్నాయి. ప్రజలు ఎలాంటి మోసాలకు గురికాకుండా అప్రమత్తంగా ఉన్నప్పటికీ, మోసగాళ్లు మోసం చేయడానికి కొత్త కొత్త మార్గాలను కనిపెడుతున్నారు. అలాంటి ఘటనే ఒకటి కర్ణాటక రాజధాని బెంగళూరులో చోటుచేసుకుంది. ఇక్కడ 43 ఏళ్ల మహిళ వృత్తిరీత్యా ఉపాధ్యాయురాలు సైబర్ నేరగాళ్ల చేతిలో పడి మోసానికి గురైంది. ఎలాంటి ఓటీపీ, లింక్ పంపకుండానే మహిళ డిజిటల్ వాలెట్ నుంచి రూ.లక్ష నగదును దుండగులు డ్రా చేశారు. సైబర్ దుండగుల ఈ కొత్తపద్ధతి తెలిసి ప్రజలు, పోలీసులు కూడా ఆశ్చర్యపోతున్నారు.మహిళ ఇచ్చిన ఫిర్యాదు ప్రకారం, బుధవారం సాయంత్రం 4.45 నుండి 5 గంటల మధ్య దుండగుడు తన తండ్రి పేరును వాడుకుని రూ. 1 లక్ష రూపాయలు స్వాహా చేసాడు. అందుకు సంబంధిచిన ఆమె ఎలాంటి లింక్ను క్లిక్ చేయలేదని చెప్పింది. ఎటువంటి OTP కూడా తనకు రాలేదని, ఎవరితోనూ ఎలాంటి ఓటీపీ నెంబర్ తను షేర్ చేయలేదని చెప్పింది. కానీ, మోసగాడు తన తండ్రికి సన్నిహితుడని చెప్పాడని బాధిత మహిళ తెలిపింది. ఆ తర్వాత అతడు తనను డబ్బు పంపమని అడిగాడు. ఈ మేరకు ఆమె ఫోన్కు ఓ మెసేజ్ పంపాడు. అంతే..తప్ప తాను ఎలాంటి ఓటీపీని షేర్ చేయలేదని, లింక్పై క్లిక్ చేయలేదని ఆ మహిళ చెప్పింది. ఇదిలావుండగా 15 నిమిషాల్లోనే ఆమె ఖాతా నుంచి లక్ష రూపాయలు డ్రా అయ్యాయని బాధిత మహిళ వాపోయింది. మహిళ ఫిర్యాదు మేరకు సైబర్ క్రైమ్లో ఇది కొత్త ట్రెండ్గా పోలీసులు అభివర్ణిస్తున్నారు. డబ్బు చోరీకి అనుమతించే కోడ్తో టెక్స్ట్ సందేశాలు ఎన్క్రిప్ట్ చేయబడతాయని సైబర్ క్రైమ్ నిపుణులు తెలిపారు. కాబట్టి ప్రజలు అప్రమత్తంగా ఉండాలని సూచిస్తున్నారు.కానీ, ఈ కేసులో పోలీసుల నిర్లక్ష్యమే కారణమని మహిళ ఆరోపించింది. గవర్నర్, సీఎం భద్రతతో బిజీగా ఉన్నామని చెప్పి పోలీసులు ఫిర్యాదు నమోదు చేయలేదని అంటున్నారు. డబ్బు పోగొట్టుకున్న గంటలోపే పోలీస్ స్టేషన్కు వెళ్లానని మహిళ చెప్పింది. మోసగాడి ఖాతాను స్తంభింపజేయాలని తాను పోలీసులను కోరానని చెప్పింది. కానీ, వారు ఆలస్యం చేశారని ఆమె ఆరోపించింది. పైగా పోలీసులకు హిందీ, ఇంగ్లీష్ తప్ప మరో భాష రాకపోవటంతో తాను చెప్పిన ఫిర్యాదును వారు అర్థం చేసుకోలేదని కూడా బాధిత మహిళ ఆరోపించింది. అంతేకాదు.. తాను పోలీస్ స్టేషన్లో ఉన్నప్పుడు కూడా ఆ దుండగుడు తనకు ఫోన్ చేస్తూనే ఉన్నాడని, మరుసటి రోజు తనకు 22 సార్లు ఫోన్ చేశాడని మహిళ చెప్పింది. బేటా నా కాల్ని అటెండ్ చేయండి, మీ ఖాతా నుండి బదిలీ అయిన డబ్బును నేను పంపుతాను అనే మెసేజ్ కూడా వచ్చిందని బాధిత మహిళ చెప్పింది.

## అర్బన్ లో ఓటింగ్ పై దృష్టి

వాళ్ళంతా చదువుకున్న వారే, పొద్దున నుండి రాత్రి వరకు ఉరుకు – పరుగుల జీవితాలు. వాళ్ళదంతా సిటీ కల్చర్ – రాజకీయాలు, రాజకీయ నాయకుల పై విశ్లేషణ చేస్తారు. కానీ ఓటు మాత్రం వేయరు. ఈసారి జరిగే ఎన్నికల్లో అర్బన్ ప్రజలతో ఓటు వేపించాలని టార్గెట్ గా పెట్టుకుంది ఎలక్షన్ కమిషన్. ఇందులో ఐటీ సెక్టార్ ఉద్యోగులే ఎక్కువ. మరి ఎన్నో ఏళ్లుగా వస్తున్న సంప్రదాయాన్ని మార్చి ఎన్నికల సంఘం ట్రెండ్ సెట్ చేస్తుందా..? లేదా అనేదీ చర్చనీయాంశం.తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు నేపథ్యంలో 2014లో జరిగిన అసెంబ్లీ, లోక్సభ ఎన్నికల్లో అత్యధికంగా 73.20% పోలింగ్ నమోదైంది. 1983 నుంచి 2018 వరకు జరిగిన సాధారణ ఎన్నికల్లో అదే అత్యధిక పోలింగ్ శాతం. 1983 నుంచి జరిగిన 9 ఎన్నికల్లో సాధారణ ఎన్నికల ఓటింగ్ సరళిని పరిశీలిస్తే సగటున 67.57% పోలింగ్ నమోదైంది. ఈ సారి అత్యధిక పోలింగ్ శాతం నమోదవుతుందనే అంచనాలు న్నాయి. రాష్ట్రంలో ప్రస్తుతం 3.26 కోట్ల ఓటర్లు ఉన్నారు.రాజకీయ పార్టీల నుంచి వచ్చిన ఫిర్యాదులను పరిశీలించి అనర్హుల ఓట్లను తొలిగించారు. దీనికితోడు ప్రతి ఒక్కరూ ఓటు వేయాలని కోరుతూ ప్రచారం చేస్తున్నారు. రాజకీయ పార్టీలు, అభ్యర్థులు కూడా పోలింగ్ శాతం పెంపుదలపై దృష్టి సారించారు. దివ్యాంగులు, 80 ఏండ్లు దాటిన వారికి ఇంటి వద్దనే ఓటుహక్కు వినియోగించుకునే అవకాశం కల్పించారు. ఇందులో భాగంగా 28 వేల మంది ఓటుహక్కు కోసం దరఖాస్తు చేసుకున్నారు.1983 లో 67శాతంతో మొదలై ప్రతీ ఏటా ఒకటి రెండు శాతం పెరుగుతూ 2018 వరకు 73శాతానికి మాత్రమే చేరింది. అయితే ఇప్పుడు జరిగే ఎన్నికల్లో కనీసం 80శాతానికి పైగా నమోదు అయ్యేలా చర్యలు తీసుకుంటుంది ఎలక్షన్ కమిషన్. ఎప్పుడూ రూరల్ ప్రాంతాల్లోనే కొన్ని సెగ్మెంట్లలో 90శాతానికి పైగా పోలింగ్ శాతం ఉంటే అర్బన్ ప్రాంతాల్లో ఉన్న గ్రేటర్ హైదరాబాద్ లో మాత్రం 50శాతం దాటడం లేదు. నాంపల్లి నియోజకవర్గంలో 44శాతం, మలక్పేట్ సెగ్మెంట్లో 42, జూబ్లీహిల్స్ 45శాతం, చార్మినార్ 40, చంద్రాయణగుట్ట 46, యాకుత్పుర 41, సికింద్రాబాద్ 49, సికింద్రాబాద్ కంటోన్మెంట్ 48, ఎల్బీ నగర్ 49, శేరిలింగంపల్లి 48, బహదూర్ పురా 50, గోషామహల్ 58, కార్వాన్ 51, సనత్ నగర్ 52, ఖైరతాబాద్ 53, అంబర్ పేట్ 55 శాతం పోలింగ్ నమోదు అయింది.

## 15 లక్షల కిలోమీటర్లు ప్రయాణం చేసిన ఆదిత్య

✍ జయభేరి, బెంగళూరు, నవంబర్ 27 :

చంద్రయాన్ – 3 తర్వాత భారత అంతరిక్ష పరిశోధన సంస్థ ఇస్రో అత్యంత ప్రతిష్ఠాత్మకంగా చేపట్టిన మరో మిషన్ ఆదిత్య. సూర్యుడిపై అధ్యయనం చేసేందుకు ఆదిత్య మిషన్ను ఇస్రో చేపట్టింది. ఈ క్రమంలో ఆదిత్య ఎల్ 1 ప్రయాణం తుది దశకు చేరుకుందని ఇస్రో ఛైర్మన్ సోమనాథ్ తెలిపారు. జనవరి 7 కల్లా ఆదిత్య వ్యోమనౌక ఎల్ 1 పాయింట్కు చేరుకునేందుకు కావాల్సిన ఏర్పాట్లు పూర్తవుతాయని చెప్పారు. ప్రస్తుతం తుది ఏర్పాట్లను చేస్తున్నామని తెలిపారు.సెప్టెంబర్ 2న ఆదిత్య ఎల్ 1ను శ్రీహరికోట లోని సతీష్ ధావన్ స్పేస్ సెంటర్ నుంచి ప్రయోగించారు. 125 రోజుల్లో 15 లక్షల కిలోమీటర్లు ప్రయాణించిన తర్వాత సూర్యునికి సమీపంలో ఉన్న ఎల్ 1 పాయింట్ను చేరుకునే లక్ష్యంతో దీన్ని ప్రయోగించారు. ఎల్ 1 పాయింట్ నుంచి సూర్యుడి చిత్రాలను తీసి భూమికి పంపించనుంది. సూర్యుడిపై లోతుగా అధ్యయనం చేసేందుకు ఇవి ఇస్రోకు ఉపయోగపడనున్నాయి.ఇలాంటి కరెక్షన్ను ఇస్రో చేపట్టడం ఇదే తొలిసారి సెప్టెంబర్ 19న చివరిసారిగా ట్రాన్స్లాగ్రాంజియన్ పాయింట్ 1 ఇన్సర్షన్ మాన్యువర్ను పూర్తి చేసిన తర్వాత దాని ట్రాక్ను సరిచేయడానికి ఇది అవసరమని ఇస్రో పేర్కొంది. ట్రాన్స్లాగ్రాంజియన్ పాయింట్ చుట్టూ హాలో ఆర్బిట్ చొప్పించాల్సి వచ్చినట్లు ఇస్రో చెప్పింది. ట్రాజెక్టరీ కరెక్షన్ చేయడంతో ఆదిత్యఎల్ 1 అంతరిక్ష వాహక నౌక.. ఉద్దేశించిన మార్గంలో సాగుతోందనే విషయం నిర్ధారణకు వస్తుందని పేర్కొన్నారు. ఇంకొన్ని రోజుల్లో మాగ్నెటో మీటర్ మళ్లీ ఆన్ చేయనున్నట్లు వివరించింది. ఇదిలా ఉండగా.. ఆదిత్యఎల్ 1 మిషన్ను సెప్టెంబర్ 2న ఇస్రో చేపట్టిన విషయం తెలిసిందే.పీఎస్ఎల్ సీ 57 లాంచ్ వెహికిల్ నుంచి ఆదిత్య ఎల్ 1ని ఇస్రో విజయవంతంగా ప్రయోగించింది. ఏపీలోని శ్రీహరికోటలోని సతీశ్ ధావన్ స్పేస్ సెంటర్ నుంచి ప్రయోగం నిర్వహించింది. ఆ తర్వాత కక్ష్యను మార్చుకుంటూ సూర్యుడి వైపు బయలుదేరింది. దాదాపు 120 రోజుల పాటు ప్రయాణించి లాగ్రేంజియన్ పాయింట్కు చేరుకోనున్నది. ఇది భూమికి 1.5 మిలియన్ కిలోమీటర్ల దూరంలో ఉంటుంది. అక్కడ నుంచి సూర్యుడిపై అధ్యయనం చేయనున్నది. సౌర గాలులు, సౌర తుఫాన్లతో పాటు నక్షత్రాల అధ్యయనంలోనూ సహాయం అందించనున్నది. నక్షత్రాలు, గెలాక్సీ, ఖగోళ శాస్త్రానికి సంబంధించి అనేక రహస్యాలను అర్థం చేసుకోవడం సహాయపడనున్నది.

# బుద్ధిలేని జనాలు సిగ్గులేని రాజకీయాలు




సార్వత్రిక ఎన్నికల నేపథ్యంలో ఆయా రాజకీయ పార్టీలు ఇచ్చే హామీలు సంక్షేమ పథకాలను చూస్తే తెలంగాణ ప్రజలకు రాజకీయ పార్టీలు ఎంత అభివృద్ధి సంక్షేమాన్ని అందిస్తున్నాయో అర్థం చేసుకోవచ్చు. సంక్షేమం అభివృద్ధి పేరుతో తెలంగాణ ప్రజల్ని బిచ్చగాళ్లను చేయడం సర్వసాధారణమైపోయింది పథకాలు సంక్షేమం అభివృద్ధి ఏ మేరకు మేలు చేస్తాయని జయభేరి కౌంటర్ విత్ కడారి శ్రీనివాస్ సమగ్ర రాజకీయ విశ్లేషణ..



...✍ కడారి శ్రీనివాస్
సీనియర్ రాజకీయ విశ్లేషకులు

✍ జయభేరి, హైదరాబాద్ :

రాష్ట్రంలో జరిగే ఎన్నికల రణరంగంలో ఆయా రాజకీయ పార్టీలు ఇచ్చే తాయిలాలు అన్ని ఇన్ని కావు.. అగ్గి తోటి కడుగు ఈ సిగ్గులేని సమాజాన్ని అన్న సినీ కవి అక్షరాలను సజీవంగా నేటికీ యువతరం గుర్తుపెట్టుకోవాలి... మారదు లోకం మారదు కాలం దేవుడు దిగరాన్ని ఎవరు ఏమైపోని అన్న ఆ గేయాన్ని ఒక్కసారి యువతరమా మనసు పెట్టి వినండి...

**బుద్ధిలేని రాజకీయ పార్టీలు సిగ్గులేని జనాలకు ఉచిత పథకాలు అందించి గొర్రెలుగా మందబుద్ధిని చేసేలా ఉచిత పథకాలు అందించి జనాలను తమ వైపు తిప్పుకునే ప్రయత్నం చేస్తున్నాయి రాజకీయ పార్టీలు.. 500 రూపాయలకు అన్నకు జై కొట్టడానికి వెళ్తున్న ఎందరో తల్లులకు ఏం తెలుసు ఈ దేశాన్ని ఈ రాష్ట్రాన్ని ఈ ప్రాంతాన్ని పూర్తిగా గెలిచిన ఆ శాసనసభ్యుడు కాసులుగా మలుచుకుంటాడని... ఈ పూట గడిస్తే చాలు ఇప్పుడు కడుపు నింతే చాలు అనుకునే అల్ప సంఖ్యాక జనాలకి ఓటు అవసరమా!? అనే సందేహం రాకమానదు. డబ్బులు ఇచ్చి ఓట్లు దండుకునే రాజకీయ నాయకులు ఎక్కడి నుంచో పుట్టుకురారు మనలో నుంచే సమాజంలో నుంచే లీడర్లుగా ఎదుగుతారు..**

అంటే ఈ సమాజం ఒక స్వార్థపరునిగా ఒక కబ్జాకోరునిగా తీర్చిదిద్దుతుంది.. ఓటు వేయడానికి వస్తున్న ప్రతి ఒక్కరు ఆలోచించాల్సిన విషయం ఒక్కటే, సంక్షేమ పథకాలలో ఏవి మనకు అవసరం ఏవి అవసరం లేని అనే వాటిని గుర్తించి ఆయా ప్రభుత్వాలకు మద్దతు తెలపాలి. కానీ ఇడ్లీ స్థానం సన్న బియ్యం ఇస్తాం రైతుకు అండగా ఉంటాం ఒంటరి మహిళలకు పింఛన్లు నిరుద్యోగ భృతి ఇలాంటి పనికిమాలిన పథకాలు మనకు అవసరమా? ఒంటరి మహిళలకు మహిళ సాధికారత కోరుతూ ఉపాధి అవకాశాలు చిన్న తరహా పరిశ్రమలు ఏర్పాటు చేసి వారికి ఉద్యోగాన్ని కల్పించాలి. నిరుద్యోగ యువతను నిర్వీర్యం చేసే నిరుద్యోగ భృతి వారిని బానిసలుగా మలిచివేస్తుంది. వారికి ప్రభుత్వ ప్రైవేటు పారిశ్రామిక రంగాల్లో ఉపాధి అవకాశాలు ఉద్యోగ అవకాశాలు కల్పించాలి. కానీ ప్రజామోదం పొందిన రాజకీయ పార్టీలు ఏం చేస్తున్నాయి!?

**75 ఏళ్ల స్వతంత్ర భారత అవనిలో నేటికీ విద్య ఉపాధి వైద్యం అందని ద్రాక్ష పండు లాగానే ఉంటున్నాయి. ఇక సోషల్ మీడియాలో వచ్చే ఆయా రాజకీయ పార్టీల ప్రకటనలను చూస్తే నవ్వాలో ఏడ్వాలో అర్థం కాదు. పచ్చి అబద్ధాలతో వచ్చే ప్రకటనలు చూసి చదువురాని ఓటర్లు మొగ్గు చూపే అవకాశం లేకపోలేదు.చదువు లేకపోతే సమాజం మెరుగుపడదు అని ఆనాడు అంబేద్కర్ ఆశించిన ఆశయాలను ఈ యువతరం ఏ కోశానా ఆ మాటల అడుగుజాడల్లో నడవడం లేదు.. 100 నోటుకు మందు బీరుకు బిర్యానీకు రంగు జెండాలను మోస్తూ యువతరం పూర్తిగా నిర్వీర్యం అయిపోయి అన్నకు జై అంటూ ముందు వరుసలో జీవితాలను బలి పెడుతున్నారు రౌడీలుగా మారిపోతున్నారు... ఎలక్షన్లు వచ్చాయి అంటే చాలు సంఘాలుగా గుంపులుగా గ్రూపులుగా ఏర్పడి ఒక్కొక్క డివిజన్లో ఒక్కొక్క ఏరియాను ఎంచుకొని డబ్బులు ఎరచూపే నీచమైన సంస్కృతికి ఒడిగెడతారు. ఆయా రాజకీయ పార్టీల ఉచ్చులో పడిపోయిన యువత దేశ భవితకు గొడ్డలిపెట్టుగా మారుతారు...**

రాజకీయ పార్టీలు అంటే పవిత్రమైన వ్యవస్థ రాజకీయం. అలాంటి రాజకీయాన్ని పూర్తిగా వ్యభిచారత్నం చేయించిన ఘనత తెలంగాణ రాష్ట్రం వచ్చిన తరువాత ఇక్కడ నెలకొంటున్న రాజకీయ పరిస్థితుల ప్రభావం మొత్తంగా కలిపి చూస్తే వ్యభిచారానికంటే నీచమైన వృత్తిగా ఎంచబడుతోంది.



## ఒక్క ఎమ్మెల్యేగా గెలవాలంటే కొన్ని కోట్ల రూపాయలు ఖర్చు పెట్టే పరిస్థితికి మనం వచ్చామంటే రాజకీయమా!? ఇది వ్యభిచారమా!?

కాలచక్రం వడివడిగా సాగిపోతున్న తరుణంలో మరొక్కసారి 2023 సాధారణ ఎన్నికల్లో తెలంగాణ రాష్ట్రంలో రాజకీయ పార్టీలు ఇచ్చే హామీలను చూస్తే అసలు ఇవి ప్రజలకు అవసరమా అని యువత ఒక్కసారి ఆలోచించాలి. సన్న బియ్యం ఇస్తాం సిలిండర్లు ఫ్రీగా ఇస్తాం తక్కువ ధరలో ఇస్తాం అనే ఈ ప్రభుత్వాల పెద్దలు 10 సంవత్సరాలు అధికారంలో ఉండి వాళ్ళు ఏం చేశారు? పది సంవత్సరాలల్లో చేయలేని పనులు చేతగాని పనులు పక్కకు పెట్టిన పనులను తమ మేనిఫెస్టోలలో చేర్చి వాటిని మేము తీరుస్తాం అని చెప్పడం అంతకంటే మూర్ఖత్వం ఇంకొకటి ఉంటుందా?

**పదేళ్ల కేంద్ర బిజెపి అధికారంలో అవినీతిని పూర్తిగా నిర్మూలించేస్తాం నల్లధనాన్ని ఇండియాకు తీసుకొచ్చి ప్రతి పేదవాడి ఎకౌంట్లో డబ్బులు వేస్తామని చెప్పిన ఆనాటి మోడీజీ 10 సంవత్సరాల నుండి చేస్తున్న పనులు ఏంటి!? ఆదాని అంబానీల కార్పొరేట్ వ్యవస్థలకు కొమ్ము కాయడం లేదా? దేశ సంపదను కొల్లగొట్టి పోతున్న నల్ల కుబేరులకు వంత పాడడం లేదా? దేశభక్తి పేరుతో ఆధ్యాత్మికతను ఎన్నికలలో లాగుతూ వందేమాతరం అన్న పవిత్రమైన స్మరణను పాడు చేస్తూ నేడు బిజెపి సాధిస్తున్నది ఏంటి!?**

తెలంగాణ రాష్ట్రం వచ్చిన తరువాత ఉద్యమ పార్టీగా ఏర్పడిన టిఆర్ఎస్ పార్టీని నమ్మి ప్రజలు 15 వరకు అధికారం ఇస్తే అవినీతి భూకబ్జా ఆరోపణలతో వందల కోట్లు వెనకేసుకున్న తెలంగాణ ప్రభుత్వం సమాధానం ప్రజలకు చెప్పాల్సిన అవసరం లేదా!? సీఎం కేసీఆర్ కలలుగన్న కాలేశ్వరం ప్రాజెక్టులో మేడిగడ్డ కూలిపోవడాన్ని ఎలా చూడాలంటారు!? ఇదే తెలంగాణ రాష్ట్రంలో టీఎస్పీఎస్సీ పేపర్ లీకేజీలు జరగడంతో రెండు దఫాలుగా విద్యార్థులు పూర్తిగా అసహనానికి గురై ఆత్మహత్యలకు పాల్పడితే ఈ ప్రభుత్వానికి కనిపించలేదా? విద్యా వ్యవస్థను పూర్తిగా గాలికి వదిలేసి రైతే రాజు రైతు కోసం పనిచేస్తున్న రైతుబంధు అందిస్తున్నాం అని చెప్పుకొచ్చే ఈ పెద్దలు 10 సంవత్సరాల నుంచి రైతు ఇప్పుడు ఏ స్థాయిలో ఉన్నాడో తెలియదా? రైతును అడ్డం పెట్టుకుని చేసే రాజకీయాలు ఇకనైనా మానుకోవాలి. యువతకు విద్య ఉపాధి అవకాశాలు కల్పించే దిశగా ముందు వాటికి ప్రాధాన్యతన ఇస్తూ రైతుకు కావలసిన సహాయ సహకారాలు యూరియా పిండి వ్యవసాయానికి కావలసిన మందులు అందించే విషయంలో ప్రభుత్వం కల్పించుకొని వారికి ఉచితంగా అందించే ప్రయత్నం చేయాలి కానీ రైతు బంధు పేరుతో రైతును చేతగానివానిగా చేసే ప్రయత్నం అందులో ధనిక భూస్వాములైన తన క్యాబినెట్ లో ఉన్న మంత్రులకే కోట్ల రూపాయలు వెళ్లడం సిగ్గు అనిపించడం లేదా!?

చరిత్రలో ఎంతో త్యాగధనులను వారి జీవితాలను చదువుకున్న ఈ నేతలు చరిత్రకారులకే మించిపోయే మరోచరిత్రను రాసుకుంటున్నారు కదా... జింబాబ్వే దేశంలో ఉచిత పథకాలు అందించి ఆ దేశం అడుక్కు తినేలా జరగలేదా!? అమెరికా అగ్రరాజ్యంగా రెండే రెండు పార్టీలతో ప్రపంచాన్ని శాసించడం లేదా? మరి భారతదేశంలో విశాల భారతావనిలో వందల పార్టీలు రంగు జెండాలతో ప్రజాస్వామ్యం పరిహాసం కావట్లేదా? అక్షరం ముక్క రానివాడు మంత్రిగా చలామణి అవుతూ ఐఏఎస్ ఐపీఎస్ లను శాసిస్తున్నాడు కదా? ఇది ఎంత ఘోర తప్పిదం.

**ఆనాడు అంబేద్కర్ రాజ్యాంగపరంగా ప్రజలలో నుంచి వచ్చినవాడు చదువుతో సంబంధం లేకుండా ప్రజలను పాలించే నాయకుడిగా ఎదుగుచు అని ఒక ఉద్దేశంతో మంచి ఆలోచనతో ఆయన అందించిన రాజ్యాంగాన్ని అడ్డంపెట్టుకుని ఏ చదువు లేని వాళ్ళు కూడా చదువుకున్న ఐఏఎస్లను ఐపీఎస్ లను శాసించే ఇంతటి దుర్గును కలగడం ఈ సమాజంలో జరగడం మంచిది కాదు.. అందుకే మారుతున్న కాలానికి మనము మారాలి కాబట్టి పరిపాలన చేసే ఎమ్మెల్యే ఎంపీ ముఖ్యమంత్రి ప్రధానమంత్రి ఇలా ఈ స్థాయిలలో నిలబడే వ్యక్తులకు కావలసిన చదువును అర్హతను కచ్చితంగా రాబోయే రోజుల్లో పెట్టాలి అని యువతరం ఆలోచిస్తోంది..**

కచ్చితంగా రాజకీయాల్లోకి వచ్చేవారు అర్హత కలిగి ఉండాలి చదువుకొని గ్రాడ్యుయేషన్ చేసి ఒక్కో పదవికి ఒక్కో క్వాలిఫికేషన్ తో ఎలక్షన్ కమిషన్ తీసుకురావాలి.. ఏ చదువు లేని అంగుటిగాల్లే ఐఏఎస్లను శాసిస్తుంటే చదువుకొని ఒక ప్రజాప్రతినిధికి సరెండర్ అయ్యే పరిస్థితి దాపురిస్తోంది ఈ సమాజంలో... భారతదేశమా పరిపక్వత చెంది నవీన నాగరిక అభివృద్ధిలో సాంకేతిక పరిజ్ఞానంలో ముందుకు పోతున్న రాజకీయ వ్యవస్థ నేటికీ మురికి కూపంగా మారుతుంది.. ఉచిత పథకాలు ఉచిత హామీలు ఉచిత అనే పదం రాజకీయ నాయకులు సిగ్గు లేకుండా అందిస్తుంటే గొర్రెల బుద్ధిలేని జనాలు అడుక్కుతిని బతికే రోజులు ఇకనైనా పోవాలి.. ప్రశ్నించే తత్వాన్ని అలవర్చుకొని నాయకులను అన్యాయానికి దిగితే ప్రశ్నించి నిలదీయాలి... అలా చేయాలంటే చదువు ఒక్కటే మార్గం యువత ఉన్నతంగా చదువుకొని రాజకీయ నాయకుల వలలో చిక్కకుండా తమ ఇంటి తల్లిదండ్రులపై తమ కెరియర్ పై దృష్టి సారించాలి... రాజకీయాలు వస్తున్నప్పుడు ఎలక్షన్లలో సరైన దిశగా నాయకులకు విద్యార్థులే బోధించాలి సూచించాలి.. అంతేకానీ ఆ నాయకుడు ఇచ్చే డబ్బులకు ఎగబడి గొర్రెల నోరు చాపొద్దు.... ఉచిత పథకాలు ఉచిత హామీలు ఇస్తున్నంతవరకు ఈ సమాజం బాగుపడదు వ్యవస్థ మారదు... అలాంటి రోజు రావాలని కోరుతూ...

# రానున్న రోజుల్లో మరింతగా అభివృద్ధి

## జోరు పెంచిన కారు.. వరుస సమావేశాలు.. ప్రజల్లో పెరుగుతున్న ప్రజాదరణ

**జయభేరి, ఉప్పల్ :**

ఉప్పల్ నియోజకవర్గం పెద్ద ఉప్పల్ గౌడ సంక్షేమ సంఘంతో ఉప్పల్ ఎమ్మెల్యే అభ్యర్థి బండారి లక్ష్మారెడ్డి, బీఆర్ఎస్ నాయకులతో కలిసి సమావేశమయ్యారు. అభ్యర్థి బండారి లక్ష్మారెడ్డికి గౌడ సంఘం మహిళలు మంగళ హారతులతో ఘన స్వాగతం పలికారు. అనంతరం లక్ష్మారెడ్డి మాట్లాడుతూ.. రాష్ట్రం ఏర్పడ్డాక గౌడ కులస్తుల సంక్షేమానికి సీఎం కేసీఆర్ కృషి చేశారన్నారు. ఈత, తాటి చెట్ల పెంపకంతోపాటు పింఛన్, బీమా సౌకర్యం కల్పిస్తున్నట్లు తెలిపారు. రానున్న రోజుల్లో మరింతగా అభివృద్ధి చేసేందుకు కృషి చేస్తానని, ఒక అవకాశం ఇవ్వండి ఉప్పల్ ప్రజలకు సేవ చేస్తా అని ఈనెల 30వ తారీకు జరిగే ఎన్నికలలో ఈవీఎం మిషన్లో మూడో నెంబర్ లో ఉన్న కారు గుర్తుకు ఓటు వేసి నన్ను గెలిపించాలని కోరారు. పిలుపు మేర దూరంలో ఉంటూ ప్రతి ఒక్కరికి అందుబాటులో ఉంటూ నియోజకవర్గ అభివృద్ధికి కృషి చేస్తూ ఉప్పల్ ప్రజల సంక్షేమానికి కట్టుబడి ఉంటానని అన్నారు. నా దృష్టికి తీసుకొచ్చిన సమస్యలను తప్పకుండా పరిష్కరిస్తానని హామీ ఇచ్చారు. లక్ష్మారెడ్డిని భారీ మెజార్టీతో గెలిపించుకుంటామని గౌడ కులస్తులు ఏకగ్రీవ తీర్మానం చేశారు. ఈ కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్ గొల్లూరి అంజయ్య, బీఆర్ఎస్ సీనియర్ నాయకులు అరటి కాయల భాస్కర్, గౌడ సంఘం అధ్యక్షులు బజారు హరినాథ్ గౌడ్, బజారు హరినాథ్ గౌడ్, బూత్కుల పెంటయ్య గౌడ్, మీనంపల్లి అశోక్ గౌడ్, బజారు కృష్ణ గౌడ్, బజారు రామరాజు గౌడ్, బింగి బిక్షపతి గౌడ్, పల్లె రాజ్ కుమార్ గౌడ్, మీనంపల్లి నరసింహ గౌడ్, కందికట్ల అశోక్ గౌడ్, పంజాల జైహింద్ గౌడ్, ఈశ్వర్ గౌడ్, బజారు అర్జున్ గౌడ్, బింగి భారత్ గౌడ్, బజారు మురళి కృష్ణ గౌడ్, బుజేందర్ గౌడ్, బూత్కూర్ సాయి గౌడ్, బూత్కూర్ కృష్ణ గౌడ్, మేడం సత్తయ్య గౌడ్, పాతగాని బాలరాజ్ గౌడ్, బజారు సురేష్ గౌడ్, బజారు వేణుగోపాల్ గౌడ్, బింగి జగదీష్ గౌడ్, బింగి బాబ్జి గౌడ్, బింగి కార్తీక్ గౌడ్, కార్యవర్గ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.











## బండారి అన్ని వర్గాల మద్దతు

**జయభేరి, ఉప్పల్:**

ఉప్పల్ నియోజకవర్గం పాతబస్తీ భరత్ నగర్ రజక సంఘంతో ఎమ్మెల్యే అభ్యర్థి బండారి లక్ష్మారెడ్డి, బీఆర్ఎస్ నాయకులతో కలిసి సమావేశమయ్యారు. సమావేశంలో పలువురు మాట్లాడుతూ.. ప్రజా నాయకులుగా పేరు తెచ్చుకున్నవారు ఎప్పటికీ వారి గుండెల్లో నిలిచే ఉంటారని, ప్రతి క్షణం ప్రజా శ్రేయస్సు కోసమే తపిస్తూ ఉండే వ్యక్తి బండారి లక్ష్మారెడ్డి అని, అనునిత్యం ప్రజల్లో ఉంటూ, పలు సేవా కార్యక్రమాలతో సాగిపోతున్న అభ్యర్థి బండారి లక్ష్మారెడ్డికి నియోజకవర్గంలోని అన్ని వర్గాలనుండి సంపూర్ణ మద్దతు, ప్రజల ఆదరణ లభిస్తోందని తెలిపారు. అనంతరం లక్ష్మారెడ్డి మాట్లాడుతూ.. కులవృత్తుల సంక్షేమం కోసం ఎన్నో పథకాలు అమలు చేస్తున్న ప్రభుత్వం కేసీఆర్ నాయకత్వంలో రజకులకు భరోసా లభించిందని, దోభీఘాట్లకు అందిస్తున్న 250 యూనిట్లలోపు ఉచిత విద్యుత్ ద్వారా ఇప్పటికే లక్షలమంది రజకవృత్తిదారులు లబ్ధి పొందతున్నారన్నారు. ప్రభుత్వ సంస్థల్లో లాండ్రీ కాంట్రాక్టును పూర్తిగా రజకులకే రాష్ట్ర ప్రభుత్వం కేటాయించిందని అన్నారు. రానున్న రోజుల్లో మరింతగా అభివృద్ధి చేసేందుకు కృషి చేస్తానని భరోసా ఇచ్చారు. ఒక్క అవకాశం ఇవ్వండి ఉప్పల్ ప్రజలకు సేవ చేస్తా అని, ఈనెల 30వ తారీకు జరిగే ఎన్నికలలో ఈవీఎం మిషన్లో మూడో నెంబర్ లో ఉన్న కారు గుర్తుకు ఓటు వేసి నన్ను గెలిపించాలని కోరారు. పిలుపు మేర దూరంలో ఉంటూ ప్రతి ఒక్కరికి అందుబాటులో ఉంటూ నియోజకవర్గ అభివృద్ధికి కృషి చేస్తూ ఉప్పల్ ప్రజల సంక్షేమానికి కట్టుబడి ఉంటానని అన్నారు. ఈ సందర్భంగా రజక సంఘం నేతలు మాట్లాడుతూ అభ్యర్థి బండారి లక్ష్మారెడ్డి గారికి సంపూర్ణ మద్దతు తెలిపారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు అరటికాయల భాస్కర్, రజక సంఘం అధ్యక్ష కార్యదర్శులు ఎర్ర కృష్ణ, జూపల్లి శ్రీనివాస్, అంతిగారి జంగయ్య, ముదిగొండ రవీందర్, ముదిగొండ బాలకృష్ణ, అంతిగారి రవి, ముదిగొండ శ్రీకాంత్, అంతిగారి పాండు, జూపల్లి బంటి, ఎర్ర అశోక్, సభ్యులు తదితరులు పాల్గొన్నారు.



## బిఆర్ఎస్ పార్టీ పథకాలకు ఆకర్షితులై చేరికలు

**జయభేరి, ఉప్పల్:**

చిల్కానగర్ డివిజన్ జయశంకర్ కాలనీ లో పిట్టల నరేష్ ముదిరాజ్, మాస శేఖర్ ఆధ్వర్యంలో వివిధ పార్టీల నుండి నాయకులు, కార్యకర్తలు, కాలనీవాసులు పెద్ద ఎత్తున సుమారు 500 మంది కేసీఆర్ చేసిన అభివృద్ధిని, అమలుచేస్తున్న సంక్షేమ పథకాల పట్ల ఆకర్షితులై, బిఆర్ఎస్ పార్టీ ప్రకటించిన మేనిఫెస్టోని చూసి హర్షం వ్యక్తం చేస్తూ, కేసీఆర్ నాయకత్వంలో మాత్రమే తెలంగాణ అభివృద్ధి చెందుతుందని బలంగా నమ్మి, తెలంగాణ రాష్ట్ర బిఆర్ఎస్ సీనియర్ నాయకులు రాగిడి లక్ష్మారెడ్డి సమక్షంలో బిఆర్ఎస్ పార్టీలో చేరారు, చిల్కానగర్ డివిజన్ అధ్యక్షులు పల్లె నర్సింగ్ రావు పాల్గొన్నారు. గులాబీ కండువా కప్పుకున్న జయశంకర్ కాలనీవాసుల బండారి లక్ష్మారెడ్డికి తమ పూర్తి సంపూర్ణ మద్దతు తెలియజేశారు. ఈ సందర్భంగా రాగిడి లక్ష్మారెడ్డి వారందరికీ గులాబీ కండువాలు కప్పి పార్టీలోకి సాదరంగా స్వాగతం పలికారు. తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రివర్యులు గత తొమ్మిది సంవత్సరాల నుండి రాష్ట్రాన్ని ఎంతో అభివృద్ధి పథంలో నడిపించారని ఇంక ముందు కూడా తెలంగాణ అభివృద్ధి చెందాలంటే మూడోసారి ముచ్చటగా తెలంగాణ ప్రభుత్వాన్ని ఏర్పాటు చేయాలని ముఖ్యమంత్రి కేసీఆర్ గారు ప్రవేశపెట్టిన మేనిఫెస్టో లోని పథకాలను ఇంటింటికి తిరుగుతూ కరపత్ర రూపంలో పంపిణీ చేస్తూ నవంబర్ 30వ తేదీన జరగబోయే ఎన్నికల్లో మూడవ నెంబర్ సంఖ్యపై కారు గుర్తుకు ఓటు వేసి బండారి లక్ష్మారెడ్డిని అత్యధిక మెజార్టీతో గెలిపించాలని కోరడం జరిగింది. ఈ కార్యక్రమంలో జయశంకర్ కాలనీ కుటుంబ సభ్యులు, బిఆర్ఎస్ ఉద్యమకారులు, సీనియర్ నాయకులు, కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.



# మేడ్చల్ లో కాంగ్రెస్ గెలుపు ఖాయం

### కేరళ మాజీ హోంమంత్రి రమేష్ చెన్నితాల

**జయభేరి, దమ్మాయిగూడ :**

దమ్మాయిగూడ మున్సిపల్ కార్పొరేషన్ కాంగ్రెస్ పార్టీ అద్వర్యంలో ఏర్పాటు చేసిన ముఖ్య నాయకుల సమావేశానికి ముఖ్య అతిధులుగా హాజరైన కేరళ మాజీ హోంమంత్రి రమేష్ చెన్నితాలా, మేడ్చల్ కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి తోటకూర వజ్రేష్ యాదవ్, రాష్ట్ర సీనియర్ నాయకులు నక్కా ప్రభాకర్ గౌడ్. రమేష్ చెన్నితాలా మాట్లాడుతూ.. ప్రజాసంక్షేమమే లక్ష్యంగా పని చేసే పార్టీ కాంగ్రెస్ పార్టీ అని ప్రజా ఆశీర్వాదంతో తెలంగాణ లో కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం ఏర్పాటు చేయబోతుందని అన్నారు.





# బిఎల్ఆర్ కు ఎమ్మార్పీఎస్ సంపూర్ణ మద్దతు

**జయభేరి, ఉప్పల్ :**

ఉప్పల్ నియోజకవర్గం హబ్సిగూడ హోటల్ స్వాగత్ గ్రాండ్ లో ఎమ్మార్పీఎస్ రాష్ట్ర గౌరవ అధ్యక్షులు సంద్రపల్లి వెంకటయ్య సభాధ్యక్షతన మాదిగల ఆత్మీయ సమ్మేళనంలో ఎమ్మెల్యే అభ్యర్థి బండారి లక్ష్మారెడ్డి ఉప్పల్ నియోజకవర్గం ఎమ్మార్పీఎస్ నాయకులతో సమావేశమయ్యారు. ఈ సమావేశంలో అభ్యర్థి బండారి లక్ష్మారెడ్డి మాట్లాడుతూ.. ఎమ్మార్పీఎస్ రాష్ట్ర నాయకులు కోరిన విధంగా ఉప్పల్ భగాయత్ లో మాదిగ భవన్ ఏర్పాటు కోసం స్థలం కేటాయింపుకు సంబంధించి మన ప్రభుత్వం ఏర్పడ్డాక ప్రభుత్వ దృష్టికి తీసుకెళ్లి స్థల కేటాయింపుకు కృషి చేస్తానని, 2 కోట్ల రూపాయల నా సొంత నిధులతో మాదిగ భవన్ నిర్మాణంలో భాగస్వామిని అవుతానని అన్నారు.

రాష్ట్రవ్యాప్తంగా ఉన్న మాదిగ సామాజిక వర్గం కోసం ఉప్పల్ నియోజకవర్గంలో మాదిగ భవన్ ఏర్పాటు అనేది గొప్ప విషయం అని, దాంట్లో నేను భాగస్వామ్యం అవడం అనేది నాకు చాలా సంతోషంగా ఉందని, ఇది ఒక గొప్ప అవకాశంగా భావించి గెలిచిన వెంటనే మాదిగ భవన్ నిర్మాణానికి కృషి చేస్తానని తెలిపారు. అలాగే రాష్ట్ర ప్రభుత్వం ఎస్సీ సామాజిక వర్గం సంక్షేమానికి పెద్దపీట వేసిందని, దేశంలో ఏ ముఖ్యమంత్రి చేయని ఆలోచన దళితబంధు పథకం అని, ఈ పథకం ద్వారా లబ్ధిదారులకు



పది లక్షల రూపాయల ఆర్థిక సహాయం అందజేస్తుందని, ఎస్సీ సామాజిక వర్గం యొక్క పేదరికం రూపుమాపి, వారి ఆర్థిక పరిస్థితి మెరుగుపరిచి సమాజంలో ఆత్మగౌరవంతో బతకాలనే గొప్ప సంకల్పంతో ఎస్సీ సామాజిక వర్గం సంక్షేమానికి రాష్ట్ర ప్రభుత్వం కట్టుబడి ఉందని అన్నారు. మన నియోజకవర్గంలో కూడా అర్హులైన ప్రతి ఒక్కరికి ఎన్నికల తర్వాత దళితబంధు పథకం అందేలా కృషి చేస్తానని హామీ ఇచ్చారు. అలాగే మన జిల్లాలోని 12 ఎస్సీ సంక్షేమ వసతి గృహాల ద్వారా ఎంతో మంది పేద కుటుంబాలకు చెందిన విద్యార్థులు చదువుకుంటున్నారని, రానున్న రోజుల్లో మరింతగా అభివృద్ధి చేసేందుకు కృషి చేస్తానని భరోసా ఇచ్చారు.

అలాగే పేదింటి ఆడబిడ్డల పెళ్లిళ్లకు కళ్యాణలక్ష్మి పథకం ద్వారా లక్ష 16 వేల రూపాయలు రాష్ట్ర ప్రభుత్వం అందిస్తుందని మూడోసారి ప్రభుత్వం ఏర్పడ్డాక ముఖ్యమంత్రి దానిని రెట్టింపు చేస్తారని అన్నారు. లక్ష్మారెడ్డి తెలిపారు. అనంతరం నియోజకవర్గ ఎమ్మార్పీఎస్ నాయకులు అభ్యర్థి బండారి లక్ష్మారెడ్డికి ఎమ్మార్పీఎస్ సంపూర్ణ మద్దతు తెలుపుతున్నట్టు ప్రకటించారు. ఈ కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్ గొల్లూరి అంజయ్య, ఎమ్మార్పీఎస్ జాతీయ అధ్యక్షులు మేడి పాపన్న, రాష్ట్ర అధ్యక్షులు వంగపల్లి శ్రీనివాస్, కోర్ కమిటీ మెంబర్స్ నాగారం బాబు మాదిగ, మంచాల యాదగిరి, కుమ్మరి సంఘం యాదగిరి, మాజీ కౌన్సిలర్ ముత్యాల నరసింహ, మహిళా విభాగం ఉపాధ్యక్షురాలు భాగ్యమ్మ, సెక్రటరీ బొల్లం జ్యోతి, మేడ్చల్ జిల్లా సెక్రటరీ వేముల హరిబాబు, గద్దల దుర్గయ్య, గొర్ల జగన్, మైలారం నాగేందర్, తదితరులు పాల్గొన్నారు.

# 15 వేలు ఇస్తాం

**జయభేరి, హైదరాబాద్, నవంబర్ 27:**

'రైతుబంధు' నిధుల విడుదలకు ఈసీ అనుమతి వెనక్కు తీసుకున్న నేపథ్యంలో టీపీసీసీ చీఫ్ రేవంత్ రెడ్డి స్పందించారు. ఈసీ నిర్ణయాన్ని స్వాగతిస్తూ ట్వీట్ చేశారు. 'రైతుబంధుతో ఓట్లు దండుకోవాలన్న దురాశ, ఆత్రుత, అహంకారం తప్ప నిజంగా రైతులకు మేలు చేయాలని ఉద్దేశం మామ, అల్లుళ్లకు లేదు. మంత్రి హరీష్ రావు వ్యాఖ్యల కారణంగానే రైతుబంధుకు ఇచ్చిన అనుమతి వెనక్కు తీసుకుంటున్నట్లు ఈసీ ఆదేశాలివ్వడం దీనికి నిదర్శనం. ఈ ద్రోహులను ఇంటికి పంపితే తప్ప తెలంగాణలో రైతులకు న్యాయం జరగదు. రైతులు ఆందోళన చెందొద్దు. 10 రోజుల్లో కాంగ్రెస్ రాగానే రూ.15 వేల రైతు భరోసా అన్నదాతల ఖాతాల్లో జమ చేస్తాం.' అని పేర్కొన్నారు.రైతుబంధు కింద తెలంగాణ ప్రభుత్వం ఏటా పెట్టుబడి సాయంగా ఒక్కో సీజన్కు ఎకరానికి రూ.5 వేల చొప్పున 2 సీజన్లకు మొత్తం రూ.10 వేలను రైతుల ఖాతాల్లో నేరుగా జమ చేస్తోంది. వానాకాలంతో పాటు యాసంగి సీజన్ ఆరంభానికి ముందే నిధులు విడుదల చేయడం ఆనవాయితీ. అయితే, ఈసారి శాసనసభ ఎన్నికల దృష్ట్యా కోడ్ అమల్లోకి రావడంతో ప్రభుత్వం నుంచి యాసంగి సీజన్కు నిధుల జమ జరగలేదు. ఇది కొనసాగుతోన్న పథకమని, దీనికి కోడ్ వర్తించదని, నిధుల విడుదలకు అనుమతించాలని ప్రభుత్వం గత నెలలో ఈసీని కోరుతూ లేఖ రాసింది. దీన్ని పరిశీలించిన ఈసీ నిధుల జమకు అనుమతించింది. ఈ నెల 28 లోపు రైతుబంధు పంపిణీ చేసేందుకు ఇటీవల ప్రభుత్వానికి అనుమతిస్తూ ఉత్తర్వులు జారీ చేసింది. ఈ క్రమంలో 28న 70 లక్షల మంది రైతుల ఖాతాల్లో సుమారు రూ.7 వేల కోట్లు విడుదల చేసేందుకు సర్కారు చర్యలు చేపట్టింది. అయితే, ఎన్నికల ప్రచారంలో భాగంగా మంత్రి హరీష్ రావు తన ప్రసంగంలో రైతుబంధు నిధుల విడుదలకు సంబంధించి ప్రస్తావించారు. 'మీరు సోమవారం టీ తాగే సమయానికి టింగ్ టింగ్ టింగ్ అంటూ రైతుల ఫోన్లకు నిధులు జమ అయినట్లు మెసేజ్ లు వస్తాయి.' అని అన్నారు. కాగా, సోమవారం గురునానక్ జయంతి సందర్భంగా దేశవ్యాప్తంగా బ్యాంకులకు సెలవు ఉంది. కానీ, హరీష్ రావు సోమవారమే డబ్బులు పడతాయని ప్రకటించారు. అటు నవంబర్ 30న పోలింగ్ కాగా, ఇప్పుడు రైతుబంధుకు అనుమతులు ఏంటీ.? అనే ఫిర్యాదులు ఈసీకి వెళ్లాయని తెలుస్తోంది.



## ఓటు హక్కుపై వినియోగంపై ప్రచారం

### యూత్ ఫర్ యాంటీ కరప్షన్

ప్రజాస్వామ్య దేశంలో ప్రతి ఒక్కరూ ఓటు హక్కు వినియోగించుకోవాలని, నోటాకైనా ఫర్వాలేదు కాని ఓటు మాత్రం తప్పకుండా వినియోగించుకోవాలని యూత్ ఫర్ యాంటీ కరప్షన్ ఆధ్వర్యంలో ఖైరతాబాద్ చౌరస్తా, ఎర్రమంజిల్, సోమాజిగూడలో ప్లకార్డులతో ప్రచారం చేశారు. ఓటు హక్కు విలువ, దాని గొప్పదనంపై వివరిస్తున్నామని సంస్థ పౌండర్ రాజేంద్ర పల్నాటి తెలిపారు. గ్రామాలలో కంటే పట్టణాలలోనే చదువుకున్న వారు పోలింగ్ రోజు ఓటుకు దూరంగా ఉంటున్నారని తెలిపారు. అసెంబ్లీ ఎన్నికలలో మీ ప్రాంతంలో నిలబడిన వారిలో ఎవరో ఒకరు మంచివారిని చూసి ఓటు హక్కు వినియోగించుకోవాలని, ఎవరూ నచ్చకపోతే కనీసం నోటాకైనా ఓటు వేయాలని వారు అన్నారు. ఓటు అనేది మన భవిష్యత్తును, మన పిల్లల భవిష్యత్తును నిర్ణయిస్తుందని, నిజాయితీగా ఓటు వేస్తేనే ప్రశ్నించే అవకాశం వస్తుందన్నారు. ఈ ఓటు హక్కు వినియోగ కార్యక్రమంలో యూత్ ఫర్ యాంటీ కరప్షన్ బృంద సభ్యులు కొమటి రమేష్ బాబు, మారియా అంతోని, బత్తిని రాజేష్, కొన్నె దేవేందర్, ఈశ్వర్, శ్రీలేఖ తదితరులు పాల్గొన్నారు.



ప్రభాత జయభేరి
jayabheridaily.com

# మన బిఎల్ఆర్ ను గెలిపించి అసెంబ్లీకి పంపించాలి

జయభేరి, ఉప్పల్ :

ఉప్పల్ నియోజకవర్గం చిల్కానగర్ డివిజన్ బీరప్పగడ్డలో ఇర్షద్ ఖాన్ (ఉప్పల్ ఖాన్) ఆధ్వర్యంలో మైనారిటీ మహిళలతో బీఆర్ఎస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి బండారి లక్ష్మారెడ్డి, తెలంగాణ రాష్ట్ర మైనారిటీ ఫైనాన్స్ కార్పొరేషన్ చైర్మన్ ఇంతియాజ్ ఇషాఖ్ సాబ్ తో కలిసి సమావేశమయ్యారు. అనంతరం మైనారిటీ ఫైనాన్స్ కార్పొరేషన్ చైర్మన్ ఇంతియాజ్ ఇషాఖ్ మాట్లాడుతూ.. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ముస్లిం మైనారిటీకి పెద్దపీట వేసిందని దేశంలో ఎక్కడా లేనివిధంగా ఒక తెలంగాణ రాష్ట్రంలోనే ముస్లిం మైనార్టీని గౌరవించి అత్యధిక సంక్షేమ పథకాలు ప్రకటించిన రాష్ట్రం ఏదైనా ఉంది అంటే ఒక్క తెలంగాణ రాష్ట్రమే అని ఆయన తెలియజేశారు. గత 10 ఏళ్ల బీఆర్ఎస్ పాలనలో ముస్లిం మైనార్టీలు చాలా సంతోషంగా ఉన్నారని మరి ముఖ్యంగా మైనారిటీ ఆడబిడ్డల పెళ్లిళ్లకు షాదీ ముబారక్, లాంటి ఎన్నో సంక్షేమ పథకాలు ఇచ్చిన రాష్ట్రం తెలంగాణ రాష్ట్రమని అన్నారు. 50 ఏళ్ల పాటు పరిపాలించిన కాంగ్రెస్ ప్రభుత్వాలు ముస్లిం మైనార్టీల సంక్షేమాన్ని విస్మరించిందని ఆరోపించారు. కాంగ్రెస్ పార్టీ ముస్లింలను కేవలం ఓటు బ్యాంకుగా వాడుకున్నదని అన్నారు. ముస్లిం మైనార్టీలకు అండగా నిలిచి వారి సంక్షేమానికి కృషిచేసింది గౌరవనీయులు సీఎం కేసీఆర్ నేతృత్వంలోని బీఆర్ఎస్ ప్రభుత్వమేనని అన్నారు. ఈ ఎన్నికల్లో బిఆర్ఎస్ పార్టీ మూడోసారి అధికారంలోకి రావడానికి ముస్లిం మైనార్టీలు మద్దతుగా నిలిచి ఓట్లు వేయాలని కోరారు. అలాగే బస్తి దవాఖానాలు ఈ ఎన్నికల మేనిఫెస్టోలో 400 రూపాయలకే గ్యాస్ సిలిండర్ మరియు సౌభాగ్య లక్ష్మి స్కీం





ద్వారా మహిళలకు ప్రతినెల 3 వేల రూపాయల భృతిని ప్రకటించడం జరిగిందనీ తెలిపారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం రాష్ట్ర వ్యాప్తంగా మైనారిటీలకు ఎన్నో అభివృద్ధి కార్యక్రమాలు, సంక్షేమ పథకాలు తీసుకొచ్చిందని అలా ఎంతోమందికి లబ్ధి చేకూరిందని, రానున్న రోజుల్లో బీఆర్ఎస్ పార్టీ అధికారంలోకి వస్తే తప్పకుండా ఎంతో మందికి మేలు జరుగుతుందని అన్నారు. మైనార్టీ వర్గం సంపూర్ణంగా లక్ష్మారెడ్డికి మద్దతు ఇచ్చి అభ్యర్థి గెలుపుకు పూర్తి సహకారం అందించాలని మైనారిటీల ఆశీర్వాదం అభ్యర్థికి ఉండాలని, లక్ష్మారెడ్డిని గెలిపించుకున్నట్లయితే ఈ నియోజకవర్గంలో ఎన్నో అభివృద్ధి కార్యక్రమాలు ప్రజలు చూస్తారని, మరి ఉప్పల్ అభివృద్ధిలో అందరూ భాగస్వాములు కావాలంటే కారు గుర్తుకు ఓటు వేయాలని కోరారు. బీఆర్ఎస్ పార్టీ అధినేత ముఖ్యమంత్రి కేసీఆర్ పరిపాలనలో తెలంగాణ రాష్ట్రం సుభిక్షంగా ఉందని అన్నారు. లక్ష్మారెడ్డిని గెలిపించి అసెంబ్లీకి పంపించాలని తెలిపారు. ఉప్పల్ గడ్డ మీద గులాబీ జెండా ఎగురవేయడం ఖాయమని ధీమా వ్యక్తం చేశారు. అనంతరం లక్ష్మారెడ్డి మాట్లాడుతూ.. నా దృష్టికి తీసుకువచ్చిన సమస్యలను పరిష్కరిస్తానని, ఎలక్షన్ ప్రక్రియ పూర్తి అవగానే అందరికీ మైనారిటీ బంధు అందేలా చేస్తానని, ప్రతి ఒక్కరికీ అందుబాటులో ఉంటూ పని చేస్తానని, మైనారిటీ సంక్షేమానికి కృషి చేస్తానని ఈ నెల 30వ తేదీన ఈవిఎం మిషన్ లో మూడో నెంబర్ లో ఉన్న కారు గుర్తుకు ఓటు వేసి నన్ను గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్ గొల్లూరి అంజయ్య, మైనారిటీ నాయకులు అలీం, జాహెబ్, నూర్, అమైర్, ఫహీం, సికందర్, అల్తాఫ్, మోసిన్, ఆసిఫ్, ముస్లీం మహిళలు తదితరులు పాల్గొన్నారు.



## గడప గడపకు కాంగ్రెస్

### ముమ్మర ప్రచారంలో సాకరబోయిన అమృత మల్లేష్ ముదిరాజ్

జయభేరి, మేడ్చల్ :

ప్రత్యేక తెలంగాణ రాష్ట్రం ఇచ్చిన కాంగ్రెస్ పార్టీని ప్రజలు కోరుకుంటున్నారని సూతరిగుడా నాయకులు సాకరబోయిన అమృత మల్లేష్ ముదిరాజ్ అన్నారు. సోమవారం ఎన్నికల ప్రచారంలో భాగంగా మేడ్చల్ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి తోటకూర వజ్రేష్ యాదవ్ కు మద్దతుగా గుండ్లపోచంపల్లి మున్సిపాలిటీ 1వ వార్డు సూతరిగుడా లో గడప గడపకు బొట్టు కార్యక్రమంతో కాంగ్రెస్ నాయకులు అమృత మల్లేష్ ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రచారానికి ప్రజల నుండి మంచి ఆదరణ వస్తుందన్నారు. తెలంగాణ ఇచ్చిన కాంగ్రెస్ పార్టీకి తప్పకుండా మద్దతుగా ఉంటామని, దొంగ హామీలతో ప్రజలను మోసం చేసిన కేసీఆర్ ని ఈ ఎన్నికల్లో గద్దె దించడమే లక్ష్యంగా ప్రజలు ఉన్నారన్నారు స్థానిక మంత్రి మల్లారెడ్డి కబ్జాలతో దోచుకోవడమే తప్ప సూతరిగుడాకి చేసిన అభివృద్ధి శూన్యం అని విమర్శించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ సాకరబోయిన మల్లేష్ ముదిరాజ్, మాజీ సర్పంచ్ బండారి నరేందర్, చింతల రాజు, చిల్ల వెంకటేష్, చింతల భాస్కర్, ఆనంద్, సాయికుమార్, నరేందర్, జైహింద్, ధనుష్, సాయికుమార్, కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



## ఆలయాలకు కార్తీక శోభ

జయభేరి, మేడ్చల్ :

కార్తీక పౌర్ణమి ని పురస్కరించుకుని శివనామ స్మరణతో శివాలయాలు మారు మోగుతున్నాయి. కార్తిక పౌర్ణమి కావడంతో ఆలయాలకు భక్తులు పోటెత్తారు. తెల్లవారుజాము నుంచే ఆలయాల్లో దీపారధన చేసి స్వామివారిని దర్శించుకుని మొక్కులు తీర్చుకుంటున్నారు. సోమవారం శివుడికి ఇష్టమైన రోజు కావడంతో ఆలయ కమిటీ భక్తులకు ఇబ్బందులు కలగకుండా ఏర్పాట్లు చేశారు. సాయంత్రం సమయంలో ఏర్పాటు చేసిన దిపోత్సవం కార్యక్రమంలో భక్తులు, మహిళలు పెద్ద ఎత్తున పాల్గొని మొక్కులు చెల్లించుకున్నారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ అధ్యక్షుడు దానమ్మగారి కృష్ణారెడ్డి, కౌన్సిలర్ దొడ్ల మల్లికార్జున్, జైత్వాల ప్రదీప్ వర్మ, దొడ్ల మధు, మండల సంజీవ్ గౌడ్, అర్చకులు వేణు,రఘు తదితరులు పాల్గొన్నారు.



## నాకు ఒక్కసారి అవకాశం కల్పిస్తే అభివృద్ధి చేసి చూపిస్తా

జయభేరి, ఘట్ కేసర్ :

మేడ్చల్ నియోజకవర్గం పోచారం మున్సిపల్ అధ్యక్షులు సురేష్ నాయక్ ఆధ్వర్యంలో రాజీవ్ గృహకల్ప కాలనీలలో ప్రచార కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా బిజెపి ఎమ్మెల్యే అభ్యర్థి ఏనుగు సుదర్శన్ రెడ్డి పాల్గొన్నారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాజీవ్ గృహకల్ప కు మంత్రి మల్లారెడ్డి ఏం చేశారో చెప్పాలే నన్ను గెలిపిస్తే రాజీవ్ గృహకల్పలకు రుణమాఫీ చేస్తాను నన్ను గెలిపిస్తే ఐదు రోజులు సమస్యలు అన్ని పరిష్కరిస్తానని హామీ పత్రం పే సంతకం చేసి హామీ పత్రం విడుదల చేశారు నాకు ఒక్కసారి అవకాశం కల్పిస్తే అభివృద్ధి చేసి చూపిస్తా రేషన్ కార్డు లేక ఎంతో మంది నిరుపేదలు ఆవేదన ఆవేదన వ్యక్తం చేస్తున్నారని ప్రతి ఒక్కరూ కమలం పువ్వు గుర్తుకు ఓటేసి గెలిపించాలని రాజీవ్ గృహకల్ప ప్రజలను కోరారు.



పీర్జాదిగూడ మున్సిపల్ కార్పొరేషన్ బీజేపి ఎస్సి మోర్చా అధ్యక్షులు బాకారం రాజశేఖర్, ట్రెసరర్ ఉప్పు వెంకట్ నారాయణ, మరికొందరు బీజెపి పార్టీకి చెందిన కార్యకర్తలు మేయర్ జక్క వెంకట్ రెడ్డి, డాక్టర్ ప్రీతి భద్రారెడ్డి ఆధ్వర్యంలో బీఆర్ఎస్ పార్టీలో చేరారు. ఈ సందర్భంగా వారికి కండువా కప్పి పార్టీ లోకి సాధారంగా ఆహ్వానించారు.

జయభేరి, మేడిపల్లి



## మూడుచింతలపల్లి మండలంలో ప్రచారం చేసిన మల్లారెడ్డి

జయభేరి, మూడుచింతలపల్లి :

పేదల జీవితాల్లో వెలుగులు నింపింది బీఆర్ఎస్ ప్రభుత్వం అని మల్లారెడ్డి అన్నారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా మేడ్చల్ జిల్లా మూడుచింతలపల్లి మండలంలో జగన్ గూడ, కేశవరం, నాగిశెట్టిపల్లి, మూడు చింతలపల్లి, లక్ష్మపూర్ గ్రామాలలో నిర్వహించిన రోడ్ షోలలో పాల్గొని ప్రసంగించారు. కొట్లాడి తెచ్చుకున్న తెలంగాణ రాష్ట్రాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధిలో నిలిపి ప్రపంచంలో ఎక్కడ లేని విధంగా పథకాలు అమలు చేస్తున్నారని వెల్లడించారు. రైతు బంధు, రైతు భీమా, కళ్యాణ లక్ష్మి, షాది ముబారక్, దళిత బంధు, బీసీ బంధు, గృహలక్ష్మి ఇలా ఎన్నో సంక్షేమ పథకాలు ప్రవేశపెట్టిన ఘనత ముఖ్యమంత్రి కేసీఆర్ కే దక్కిందని అన్నారు. అంతే కాకుండా మరో సారి బీఆర్ఎస్ ప్రభుత్వం



అధికారంలోకి రాగానే మహిళలకు ప్రతి నెల 3 వేల రూపాయల పింఛను అందిస్తామని, ఆసరా పించన్లను 5 వేలు, వికలాంగ పింఛన్లు 6 వేలు, రైతు బంధును 16 వేలు, ఆరోగ్య శ్రీ గరిష్ట పరిమితిని 15 లక్షల రూపాయలకు పెంచుతామని స్పష్టం చేశారు. ఇక గ్యాస్ సిలిండర్ ను 400 రూపాయల కే అందిస్తామని హామీ ఇచ్చారు. తెల్ల రేషన్ కార్డు దారులకు సన్న బియ్యం అందించడంతో పాటు 5 లక్షల రూపాయల బీమా వర్తింప చేస్తామని ప్రకటించారు. మేడ్చల్ నియోజకవర్గంలో గతంలో ఎన్నడూ లేని విధంగా అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టినట్లు మంత్రి వెల్లడించారు . ఈ సారి జరిగే ఎన్నికల్లో ప్రజలు బీఆర్ఎస్ పార్టీకి పట్టం కట్టాలని మంత్రి కోరారు, ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ రాష్ట్ర సీనియర్ నాయకులు హరిమోహన్ రెడ్డి ,ఎంపీపీ హారిక, బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు మల్లేష్ గౌడ్, సర్పంచులు ,సర్పంచుల సంఘం విష్ణువర్ధన్ రెడ్డి, జ్యోతి బలరాం గౌడ్, కృపాకర్ రెడ్డి, జాం రవి, సింగం ఆంజనేయులు, ఉపసర్పంచులు, వార్డు సభ్యులు కార్యకర్తలు పాల్గొన్నారు.




## సీనియర్ సిటిజన్స్ తో ఆత్మీయ సమ్మేళనం



జయభేరి, ఘట్ కేసర్ :

పోచారం మున్సిపల్ పరిధిలోని సంస్కృతి టౌన్షిప్ లో సీనియర్ సిటిజన్స్ తో ఆత్మీయ సమ్మేళనం కార్యక్రమంలో సోమవారం పాల్గొన్న కార్మిక శాఖ మంత్రివర్యులు బిఆర్ఎస్ పార్టీ అభ్యర్థి చామకూరా మల్లారెడ్డి. ఈ కార్యక్రమంలో మల్లారెడ్డి మాట్లాడుతూ.. టౌన్షిప్ అభివృద్ధికి రోడ్లు పర్కులు మౌలిక సదుపాయాలు కల్పించమని తెలిపారు. మరోసారి కారు గుర్తుకు ఓటు వేసి గెలిపించాలని కోరారు. ఈకార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ బోయపల్లి కొండల్ రెడ్డి, వైస్ చైర్మన్ రేద్యనాయక్, పోచారం మున్సిపల్ భారత్ రాష్ట్ర సమితి అధ్యక్షులు మందాడి సురేందర్ రెడ్డి, ప్రధాన కార్యదర్శి నల్ల వెల్లి శేకర్ ముదిరాజ్ కౌన్సిలర్స్ బెజ్జంకి హరి ప్రసాద్ రావు, మెట్టు బల్ రెడ్డి, సర్వ రవీందర్, కో ఆప్షన్ సభ్యులు దాసరి శంకర్, అక్రమ్ ఆలి నాయకులూ బద్దం జగాన్ మోహన్ రెడ్డి, సామల బుచ్చి రెడ్డి, రాజేశ్వర్, కొమ్ముల ప్రశాంత్ చక్ర పని , టౌన్షిప్ సీనియర్ సిటిజన్స్, నాయకులూ కార్యకర్తలు నాయకులు పెద్ద సంఖ్య లో పాల్గొన్నరు.



## రైతు బంధు అపేశారు

### కాంగ్రెస్ పై మండిపడ్డ నేతలు

జయభేరి, హైదరాబాద్, నవంబర్ 27:

షాద్నగర్లో ఏర్పాటు చేసిన బీఆర్ఎస్ ప్రజా ఆశీర్వాద సభలో సీఎం కేసీఆర్ కీలక కామెంట్స్ చేశారు. కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు ఎంతోమంది రైతు బంధు పొందుతున్నారని.. దాన్ని ఆపడానికి వారికి సిగ్గు, మానం ఏమైనా ఉందా అంటూ ఘాటుగా ప్రశ్నించారు. రైతుబంధు ఆపాలని కాంగ్రెస్ నేతలు గత నెలలో ఫిర్యాదు చేశారని కేసీఆర్ తెలిపారు. ఇది ఎప్పుడూ జరిగే తంతు అని తాను రిక్వెస్ట్ చేస్తే.. ఈనెల 28న రైతుబంధు ఇచ్చేందుకు ఎన్నికల సంఘం ఒప్పుకుందని అన్నారు. కాంగ్రెస్ నాయకులు మరోసారి ఫిర్యాదు చేయడంతో.. రైతుబంధును కేంద్ర ఎన్నికల సంఘం మళ్లీ ఆపేసిందని ఆరోపించారు.రాష్ట్ర భవిష్యత్తు నిర్ణయించే ఓటును వివేకంతో వేయాలని సీఎం కేసీఆర్ ఓటర్లకు సూచించారు. అభ్యర్థులతో పాటు వారి పార్టీల చరిత్ర, దృక్పథం చూడాలన్నారు. ఇందిరమ్మ రాజ్యంలో ఆకలి కేకలు తప్ప.. ఏమీ ఉండలేదన్నారు. బీఆర్ఎస్ను గెలిపిస్తే.. షాద్నగర్ వరకు మెట్రో రైలు, మెడికల్ కళాశాల నిర్మిస్తామని కేసీఆర్ హామీ ఇచ్చారు.తెలంగాణలో రైతుల ఖాతాల్లో పడాల్సిన రైతు బంధు పథకం నిధులకు కేంద్ర ఎన్నికల సంఘం బ్రేక్ వేసింది. ఎన్నికల టైంలో రైతుల ఖాతాల్లో నిధులు వేయడం రూల్స్కు విరుద్ధమని వచ్చిన ఫిర్యాదు మేరకు నిర్ణయాన్ని వెనక్కి తీసుకుంది. ఇలా ఈసీకి ఫిర్యాదు చేయడంలో కాంగ్రెస్ పార్టీ ముందంజలో ఉందని బీఆర్ఎస్ ఆరోపిస్తోంది. ఇవాళ రైతుల ఖాతాల్లో పడాల్సిన డబ్బులను పడకుండా చేసింది మాత్రం కాంగ్రెస్ నేతలే అంటున్నారు. జహీరాబాద్ ప్రజా ఆశీర్వాద సభలో పాల్గొన్న హరీష్ కాంగ్రెస్ వాళ్లే పని గొట్టుకొని ఫిర్యాదులు చేయించి రైతు బంధును బంద్ చేయించారని విమర్శించారు. రైతు బంధును ఆపేయించిన కాంగ్రెస్ వాళ్లను ఓటుతో పోటు పోడవాలని పిలుపునిచ్చారు. రైతు బంధు దుబారా ఖర్చని కాంగ్రెస్ నేతలు విమర్శలు చేస్తున్నారని ఇప్పుడు ఆ డబ్బులు కూడా రాకుండా చేస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. అందుకే రిస్క్ వద్దని కారు గుర్తుకు ఓట్లు వేయాలని సూచించారు. మూడు రోజుల క్రితం రైతు బంధు నిధుల విడుదలకు ఓకే చెప్పిన ఈసీ సడెన్గా ఎందుకు మాట మార్చిందని ప్రశ్నించారు హరీష్. దీనికి కాంగ్రెస్ నేతల ఫిర్యాదులే కారణమన్నారు. రైతు బంధు ఇచ్చే ఉద్దేశం కాంగ్రెస్ లేదని ఒకవేళ కాంగ్రెస్ గెలిస్తే రైతుబంధు మూసేస్తారని ఆరోపించారు. రైతు బంధు ఎన్ని రోజులు ఆపుతారో చూద్దాం అన్నారు హరీష్. డిసెంబర్ 3 వరకు ఆపగలరేమో కానీ ఆ తర్వాత వారి వల్ల కదాన్నారు. తరువాత వచ్చేది తమ ప్రభుత్వమే అని హరీష్ స్పష్టం చేశారు. ఆ తర్వాతే రైతు బంధు పైసలు టింగు టింగుమంటూ పడతాయన్నారు. జహీరాబాద్లో వెలుగులు నింపింది కేసీఆర్ అని... మంచి నీళ్లు ఇచ్చింది కారు గుర్తు అని తెలిపారు. కరెంట్ విషయంలో పక్కనే ఉన్న కర్ణాటకను గుర్తు చేసుకోమన్నారు హరీష్. తప్పిపోయి కాంగ్రెస్కి ఓటేస్తే మూడు లేదా ఐదు గంటల కరెంటే దిక్కయితదని హెచ్చరించారు. కర్ణాటకలో వంద రోజుల్లో రెండున్నర లక్షల ఉద్యోగాలు ఇస్తామని రాహుల్ ప్రియాంక చెప్పిండ్రని... కానీ ఇంతవరకు నోటిఫికేషన్ ఇయ్యలేదన్నారు.

### కాంగ్రెస్ రైతు వ్యతిరేకత: కవిత

రైతు బంధు పథకాన్ని కాంగ్రెస్ పార్టీ ఆపేయించిందని బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత నిప్పులు చెరిగారు. రైతు బంధు ఇప్పటికే అమల్లో ఉన్న పథకమని, 10సార్లు రైతుల ఖాతాల్లో డబ్బు జమ చేసిందని గుర్తు చేశారు. అది ఎన్నికల మెనిఫెస్టోలో పెట్టకున్నా ప్రవేశపెట్టిన పథకమని చెప్పారు. కాంగ్రెస్ నాయకులు వెంటబడి రైతు బంధు పథకాన్ని ఆపించారని మండిపడ్డారు. ఈ పథకం కింద 65 లక్షల మంది రైతులకు రూ. 72 వేల కోట్ల మేర నిధులను ఇచ్చామని, దాంతో రైతులు బీఆర్ఎస్ వైపు ఉన్నారన్న అభద్రతతో కాంగ్రెస్ ఫిర్యాదు చేసిందని అన్నారు. కాంగ్రెస్ నాయకులు రైతు వ్యతిరేకతను చాటుకున్నారని, రైతుల నోటికాడి బుక్కను గుంజుకున్నారని నిప్పులు చెరిగారు.

# అగ్ర కులాలలో పుడితేనే పోటీ చేయాలా...?

## బహుజన కులాల్లో పుడితే పోటి చేయకూడదా..?

- రాజకీయాలకతీతంగా బహుజనులంతా ఏకం కావాలి
- ఎవరెన్ని కుట్రలు చేసినా ఈ నాలుగు రోజుల పాటే... తరవాత బహుజనులదే రాజ్యాధికారం

**జయభేరి, సూర్యాపేట :**

అగ్రకులాల పుట్టిన వారికి పోటీ చేయాలా... బహుజన కులాల లో పుట్టిన వారికి పోటీ చేసే అవకాశం లేదా.. ప్రజలే గమనించాలని బిఎస్పి పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి వట్టె జానయ్య యాదవ్ అన్నారు. సోమవారం సూర్యాపేట మండలం టేకుమట్ల, యండ్లపల్లి, హనుమ తండా, రామారం గ్రామాలలో ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత 75 సంవత్సరాలుగా అగ్రకుల నాయకుల చేతిలో ఇబ్బందులు పడుతున్నామని, వారి చేతిలో రాజ్యాధికారం ఉండడమే అందుకు కారణమని అన్నారు. బహుజనులకు రాజ్యాధికారం వస్తే బహుజనులంతా నియంత పాలన నుంచి విముక్తి పొందుతారని అన్నారు. ఇందుకోసం రాజకీయాలకతీతంగా బహుజనులు అంతా ఏకం కావాలని పిలుపునిచ్చారు. ఈ నాలుగు రోజులపాటు ఎవరు ఎన్ని ఇబ్బందులకు గురిచేసిన మౌనం వహించి ఏనుగు గుర్తుకు ఓటు వేస్తే బహుజనుల చేతికి రాజ్యాధికారం వస్తుందని అన్నారు.





గత వారం రోజులుగా వాడవాడనా గ్రామ గ్రామాన బిఎస్పి పార్టీకి ఆదరణ పెరుగుతుందని నవంబర్ 30న జరిగే ఎన్నికలలో బీఎస్పీ పార్టీ గెలవబోతుందని ఆశాభావం వ్యక్తం చేశారు. హనుమతండ సమీపంలో హమాలీ కూలీలతో మాట్లాడి వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. బిఆర్ఎస్ అసమర్థ పాలన వలన ఐకెపి సెంటర్లు లేక రైతులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని అన్నారు.

ప్రచార కార్యక్రమంలో మాజీ సర్పంచ్ సాయిని నాగేశ్వరరావు, మాజీ ఎంపిటిసి సభ్యులు ముక్కాంల పద్మ సుమన్, తాటి పాముల సంధ్యారాణి, వల్లాల సైదులు, నిరుడు శ్రీను, ముండ్ల కృష్ణయ్య, ఇంద్ర కంటి శంకర్, సైదుల గోవర్ధన్, పబ్బు రాములు, ముక్కామల శ్రీను, భీమనబోయిన బిక్షపతి ఉప్పుల కృష్ణ, కల్లేపల్లి పరశు రాములు, వల్క శ్రీనివాస్, ప్రవీణ్, బొర్ర జానయ్య, సైదులు, నక్క నాగయ్య, మహేష్, యాదగిరి చిలక బిక్షం, కొండల్, వెంకన్న తదితరులు పాల్గొన్నారు.



## గాదరి కిషోర్ కు ఎందుకు ఓటు వేయాలి?

ఎమ్మార్పీఎస్ కొడుకుల్లారా అని తిట్టినందుకా..
మా పార్టీ వాళ్లకు తప్ప వేరే వాళ్లకు పథకాలు అందజేస్తే లాగులుపగల గొడతాఅన్నందుకా..
మాకు అభివృద్ధి జరగలేదని ప్రశ్నించినందుకు ఇత్తుపగల చంపుతా అన్నందుకా..
అదేవిధంగా పక్కన పాలకుర్తి నియోజకవర్గం లో దళిత బంధు,మూడెకరాల భూమి, డబుల్ బెడ్ రూమ్ ఇండ్లు, పంపిణీ జరిగే రావులపల్లి గ్రామంలో ఇవి ఇంకా వస్తది అనే కాలయాపన ముచ్చట్లు చెబుతున్నందుకా..
ఇసుక దోపిడీ చేసినందుకా..
ప్రశ్నించిన వారిపై దాడులు చేయించినందుకా..
దళిత బందులో తన పార్టీ నాయకులకు సగం వాటా ఇచ్చినందుకా..
తొమ్మిదేళ్లలో కనీసం రేషన్ కార్డులు ఇవ్వనందుకా..
ఎలక్షన్ల ముందు హడావుడిగా వంద పడకల వైద్యశాలకు శంకుస్థాపన చేసి నందుకా..
ప్రభుత్వ డిగ్రీ కాలేజ్ తెచ్చినందుకా..
గుంతల మయమైన రోడ్లను చేసినందుకా..
ఇసుక దోపిడి చేయకుంటే మీకు చిత్త శుద్ధి ఉంటే ఒక్కనాడైన ఇసుక లారీలను అడ్డుకున్నారా..
ఏటి ఒడ్డున ఉన్న గ్రామాలు మీకు ఓటు వేయలేదా..
ఇసుక ఎత్తితే భుగార్భాజలలు ఎండిపోతవని తెలియదా..
అక్రమ ఇసుక రవాణా అని మీ పార్టీ నాయకులు కార్యకర్తలు ధర్నా చేయలేదు ఎందుకు?
ఎందుకు, ఎందుకు, ఎందుకు ఎందుకు ఎందుకు ఎందుకు ఎందుకు ఎందుకు ఎందుకు ఎందుకు ఎందుకు ఎందుకు..
అనే ప్రశ్నకు సమాధానం కిశోర్ స్థానికుడు కాదు కాబట్టే ఇక్కడ ప్రజల బాగోగులు అతనికి అవసరం లేదు..
పథకాలు ఇచ్చినం అని జబ్బలు చరిచుకుంటున్న వారికి ఒక్కటే చెప్పాలనుకుంటున్నాను.
ప్రజల సొమ్మును పన్నుల రూపంలో వసూలు చేసి, పథకాల రూపంలో ఇచ్చి, మీరు ఏదో కష్ట పడి సంపాదించిన డబ్బును ఇస్తునట్టు.. డబ్బా కొట్టుకుంటారు ఎందుకు?

**- మీ ఒక సామాన్య ఓటరు**

## బైక్ ర్యాలీతో హోరెత్తిన బిజెపి సైన్యం

- బిజెపి అధికారంలోకి తీసుకురావటమే లక్ష్యంగా బైక్ ర్యాలీ
- స్వచ్ఛందంగా బైక్ ర్యాలీలో పాల్గొన్న సంకినేని అభిమానులు.
- సంకినేని వెంకటేశ్వరరావు మద్దతు తెలిపిన యువకులు.
- 200 బైక్ లతో ర్యాలీ తీసిన బీజేవైఎం రాష్ట్ర నాయకులు సంకినేని వరుణ్ రావు
- బైక్ ర్యాలీ చూసి బెంబేలెత్తుతున్న బీఆర్ఎస్, కాంగ్రెస్ శ్రేణులు



**జయభేరి, సూర్యాపేట:**

సూర్యాపేట బిజెపి ఎమ్మెల్యే అభ్యర్థి సంకినేని వెంకటేశ్వరరావు ఎమ్మెల్యేగా గెలిపించుకోవాలనే లక్ష్యంతో సూర్యాపేట పట్టణానికి చెందిన యువకులు స్వచ్ఛందంగా తరలివచ్చి సూర్యాపేట జిల్లా కేంద్రంలో భారీగా బైక్ ర్యాలీ నిర్వహించారు. సంకినేని వెంకటేశ్వరరావు కు సంపూర్ణ మద్దతు తెలుపుతూ యువకులు సూర్యాపేట పట్టణంలో భారీ ఎత్తున బైక్ ర్యాలీ నిర్వహించారు. సుమారుగా 200 మందికి పైగా యువకులు స్వచ్ఛందంగా వెంకటేశ్వరరావు ఇంటికి వచ్చి అయన కు మద్దతు తెలిపారు. అనంతరం బీజేవైఎం రాష్ట్ర అధికార ప్రతినిధి సంకినేని వరుణ్ రావు ఆధ్వర్యంలో సూర్యాపేట పట్టణంలో యువకులతో బైక్ ర్యాలీ ఉత్సాహంగా సాగింది. సుమారుగా 200 మందితో తీసిన బైక్ ర్యాలీ కుడ కుడ రోడ్డు మీదుగా కొత్త బస్టాండ్, తెలంగాణ తల్లి విగ్రహం ,శంకర్ విలాస్, సెంటర్ వాణిజ్య భవనం ,పొట్టి శ్రీ రాములు సెంటర్ ,చర్చి కాంపౌండ్, ఖమ్మం క్రాస్ రోడ్డు మీదుగా సాగింది. అడుగడుగునా యువకులు బిజెపి జండాలతో జై సంకినేని... కమలం గుర్తుపై మన ఓటు అంటూ... నినాదాలు చేస్తూ ఉత్సాహంగా బైక్ ర్యాలీ నిర్వహించారు. సూర్యాపేటలో బిజెపి ర్యాలీ చూసిన ప్రజానీకం సంకినేని వెంకటేశ్వరరావు గెలుపు ఖాయమైందని ధీమా వ్యక్తం చేస్తున్నారు. సూర్యాపేట అభివృద్ధి సంకినేని వెంకటేశ్వరరావు తోనే సాధ్యమని ఇప్పటికే ప్రజానికం కంకణ బద్ధులై ఉన్నారు. నవంబర్ 30న జరిగే శాసనసభ ఎన్నికలలో కమలం పువ్వు గుర్తుపై ఓటు వేసి సంకినేని వెంకటేశ్వరరావును గెలిపించుకుంటామని సూర్యాపేట నియోజకవర్గ ప్రజానీకం పేర్కొంటున్నారు. కాగా బిజెపి మద్దతు తెలుపుతూ సూర్యాపేట పట్టణంలో యువకులు తీసిన బైక్ ర్యాలీని చూసి బీఆర్ఎస్, కాంగ్రెస్ శ్రేణులు బెంబేలెత్తుతున్నారు. సూర్యాపేట పట్టణంలో చెందిన యువత సంకినేని వైపు వెళ్లడంతో ఆ పార్టీ శ్రేణులు తలలు పట్టుకుంటున్నారు. యువకులను తమ వైపు తిప్పుకోవడంలో టీఆర్ఎస్ కాంగ్రెస్ విఫలమయ్యారని ప్రజానికం పేర్కొంటున్నారు.



## ఇప్పటికి ఎన్ని ఉద్యోగాలు భర్తీ చేశారు?

**జయభేరి, సూర్యాపేట :**

సూర్యాపేట నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి రామ్ రెడ్డి దామోదర్ రెడ్డి విజయం కోసం.. సూర్యాపేట మండలం అరేగూడెం, దాస్ తండా గ్రామంలో ఎన్నికల ప్రచార కార్యక్రమంలో పాల్గొన్న TPCC రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పటేల్ రమేష్ రెడ్డి ప్రచారంలో ప్రసంగించారు. సూర్యాపేట అభివృద్ధి కోసం BRS పార్టీ 7,000 కోట్లు ఖర్చు పెట్టామని చెబుతుంది ఎక్కడ ఏడు వేల కోట్లు పెట్టారో చర్చకు సిద్ధం. అరేగూడెం లేదా దాస్ తండా గ్రామానికి వస్తే పచ్చని చెట్టు కింద కూర్చొని చర్చించడానికి సిద్ధం. పది సంవత్సరాల మీ పాలనలో ఏ గ్రామంలోనైనా డబుల్ బెడ్ రూమ్ ఇండ్లు నిర్మించారా..? కొత్త పెన్షన్లు, కొత్త రేషన్ కార్డులు పంపిణీ చేశారా..? తెలంగాణ వస్తే ఇంటికి ఒక ఉద్యోగం అన్నారు. ఎన్ని ఉద్యోగాలు భర్తీ చేశారు..? నియోజకవర్గంలో జరిగిన అభివృద్ధి కాంగ్రెస్ పార్టీ హయాంలో దామోదర్ రెడ్డి హయాంలో మాత్రమే. మూసి ప్రాజెక్ట్ కూడా తామే నిర్మించాము అన్నట్లు ప్రవర్తిస్తున్నారు. ఒక గేటు మరమ్మత్తు చేపించడానికి సంవత్సర కాలం పట్టింది. రేపు జరగనున్న అసెంబ్లీ ఎన్నికలలో కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం ఏర్పడడం ఖాయం. అధికారంలోకి వచ్చిన వెంటనే 6 గ్యారెంటీ పథకాల అమలు చేసి అన్ని వర్గాల సంక్షేమం కోసం కృషి చేస్తాం. కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొని సభలను విజయవంతం చేశారు.





## బహుజన వాదం గెలిపించడమే లక్ష్యం

- బలపడుతున్న బహుజన వాదం
- బీఎస్పీ పార్టీలో చేరిన తెలంగాణ జన సమితి జిల్లా ఉపాధ్యక్షులు కంబలపల్లి శ్రీనివాస్

**జయభేరి, సూర్యాపేట :**


తెలంగాణ జన సమితి జిల్లా ఉపాధ్యక్షులు కంబలపల్లి శ్రీనివాస్ తెలంగాణ జన సమితికి రాజీనామా చేసి సోమవారం బిఎస్పి పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి వట్టె జానయ్య యాదవ్ గారి సమక్షంలో బీఎస్పీ పార్టీలో చేరారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. బహుజనుల అభివృద్ధి కోసం నిరంతరం పోరాటం చేస్తున్న వట్టె జానయ్య యాదవ్ గారిని గెలిపించడం ప్రతి ఒక్కరి బాధ్యత అని అన్నారు. అగ్రకుల నాయకులు నియంత పాలన చేస్తూ బడుగు బలహీన వర్గాలపై దాడులు చేస్తున్నారని వారికి గుణపాఠం చెప్పాలంటే బీఎస్పీ పార్టీ ఏనుగు గుర్తుపై ఓటు వేసి గెలిపించాలని కోరారు. ఆయనతోపాటు బిజెపి పార్టీ 29వ వార్డు ఇన్చార్జి బొడ్డు నాగరాజు ఆ పార్టీకి రాజీనామా చేసి బి ఎస్ పి పార్టీలో చేరారు. పార్టీలో చేరిన వారికి జానయ్య యాదవ్ పార్టీ కండువాను కప్పి ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో ప్రముఖ న్యాయవాది మాంద్ర మల్లయ్య యాదవ్, కుంభం వెంకన్న తదితరులు పాల్గొన్నారు.



## జయవీర్ ను ని భారీ మెజార్టీతో గెలిపించండి

**జయభేరి, నాగార్జునసాగర్ :**

కాంగ్రెస్ పార్టీ కాంగ్రెస్ అభ్యర్థి అయిన కుందూరు జయవీర్ రెడ్డి హిల్ కాలనీ లో జరిగిన ప్రచార సభలలో కుందూరు జయవీర్ రెడ్డి తో పాటు పటేల్ రమేష్ రెడ్డి పాల్గొని ప్రసంగించారు. కుందూరు జయవీర్ రెడ్డి మాట్లాడుతూ.. మా తండ్రిగారైన కుందూరు జానారెడ్డి ఈ ప్రాంతానికి ఎన్నో సేవా కార్యక్రమాలు చేశారు. ఇప్పుడు ఉన్న ప్రస్తుత బిఆర్ఎస్ అభ్యర్థి అయిన నకిరేకల్ వాసి నోముల భరత్. మన ప్రాంతాన్ని మనం పాలించుకోవాలని మనకి వలసవాదులు వద్దనికుందూరు జయవీర్ రెడ్డి విజ్ఞప్తి చేశారు. వేలాది తెలంగాణ అమరవీరుల త్యాగాలను గుర్తించి సోనియా గాంధీ తెలంగాణ రాష్ట్రాన్ని ప్రసాదించారు. సాధించుకున్న తెలంగాణలో కేసీఆర్ కుటుంబం మాత్రమే బాగుపడింది. నీళ్లు, నిధులు, నియామకాల కోసం ఉద్యమం జరిగింది. ఉద్యమ ఆకాంక్షలకు అనుగుణంగా కెసిఆర్ పాలన కొనసాగలేదు. రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రావడానికి సోదరుడు పటేల్ రమేష్ రెడ్డి సీనియర్ నాయకుడు అయినా దామోదర్ రెడ్డి కోసం తన సీటును త్యాగం చేశాడు. పటేల్ రమేష్ రెడ్డి త్యాగాన్ని గుర్తించిన కాంగ్రెస్ పార్టీ అధిష్టాన వర్గం గౌరవమైన పదవితో సర్దుబాటు చేస్తుంది. పటేల్ రమేష్ రెడ్డి మాట్లాడుతూ.. మాజీ మంత్రివర్యులు జానా రెడ్డి ఈ ప్రాంతానికి ఎన్నో సేవలను అందించారు. ఈరోజు వారి కుమారుడు అయినా జయవీర్ రెడ్డి ఈ ప్రాంతానికి సేవ చేయడానికి మీ ముందుకు వచ్చారు. 30న జరగనున్న ఎన్నికలలో జయవీర్ రెడ్డిని అత్యధిక మెజారిటీ తో గెలిపించండి అని అన్నారు.



గడప గడపకు ఏనుగు గుర్తు ప్రచార కార్యక్రమంలో ప్రతి మగవారి విజయం వెనక ఆడవారే అనేది ఎంత వాస్తవమో ప్రజా ప్రతినిధుల అసెంబ్లీకి పంపడంలో ఆడవారిగా మనమే చైతన్యం అవ్వాలి మద్యంతో మహిళల తాళిబొట్లు తెంపుతున్న పాలన కాకుండా మహిళలకు రక్షణ అందించే రాజ్యం రావాలంటే మన బహుజన సోదరుడు వట్టే జానయ్య యాదవ్ ఏనుగు గుర్తుపై మీ అమూల్యమైన ఓటు వేసి గెలిపించడంలో మహిళలుగా మనం ముందుండాలి. అని వట్టే రేణుక యాదవ్ అన్నారు.



ప్రభాత జయభేరి jayabheridaily.com




# గత పాలకుల నక్క జిత్తులకు మోసపోవద్దు

## ఒకరు అభివృద్ధి పేరుతో అవకాశం ఇవ్వాలంటూ.. మరొకరు చివరిసారి అంటూ కొంగ జపాలు చేస్తున్నారు.. ఇప్పటివరకు వీరితో ఒరిగిందేమీ లేదు.. ముందు రోజుల్లో కూడా ఒరిగేది లేదు.. సూర్యాపేట గడ్డమీద ఎగిరేది నీలి జెండా.. బిఎస్పి పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి వట్టె జానయ్య యాదవ్

**జయభేరి, సూర్యాపేట :**

గతంలో పాలన చేసి అభివృద్ధి చేయకుండా ఎన్నికల ముందు వచ్చి నక్క జిత్తులకు పాల్పడుతున్న గత పాలకులను నమ్మి మోసపోవద్దని బిఎస్పి పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి వట్టె జానయ్య యాదవ్ గారు అన్నారు. సోమవారం సూర్యాపేట మండలం బాలెంల , ఆరెగూడెం, రాయిని గూడెం గ్రామాలలో ఎన్నికల ప్రచారం చేపట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఒకరేమో అభివృద్ధి పేరుతో అవకాశం ఇవ్వాలని, మరొక ఆయన ఇదే నాకు చివరి అవకాశం గెలిపించాలని కొంగ జపాలు చేస్తున్నారని అన్నారు. ప్రజలకు అన్యాయం జరిగినప్పుడు అందుబాటులో లేకుండా హైదరాబాదులో ఉండి, నేడు అన్నివేళలా అందుబాటులో ఉంటామని నమ్మ పలుకుతున్నారని అన్నారు. సూర్యాపేట నియోజకవర్గ ప్రజలు చైతన్య వంతులయ్యారని అగ్రకుల నాయకుల ఆగడాలు ఇక చెల్లబోవు అని అన్నారు. నవంబర్ 30న జరగబోయే ఎన్నికల్లో ఏనుగు గుర్తుకు ఓటు వేసి సూర్యాపేట నుంచి తుంగతుర్తి దొంగలను తరిమికొట్టాలని అన్నారు. ప్రచార కార్యక్రమంలో ఉప్పల సందీప్, పల్స నరేష్, శివరాత్రి చిరంజీవి, గోళ్ళ చిరంజీవి, ఆవుదొడ్డి మహేష్,చెవుల అనిల్,ఎడ్ల వెంకన్న, నారబోయిన బాలరాజు, భూపతి రుద్ర, మామిడి టైసన్, ఉప్పల మధుసూదన్, కల్లేపల్లి శ్రీకాంత్, సిరపంగి మహేష్, దొంగరి సందీప్, కిషోర్, సింగం మహేష్, ఉప్పునూతల తరుణ్, గోళ్ళ పరమేష్, మట్టి మహేష్, నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

# చొప్పదండిలో "హస్తం" హవా

**జయభేరి, జగిత్యాల :**

చొప్పదండి అసెంబ్లీ నియోజకవర్గం ఓటర్లు ఒక్కసారి గెలిచిన అభ్యర్థిని మరోసారి అవకాశం ఇవ్వకుండా మారుస్తూ విలక్షణమైన తీర్పు ఇస్తూ మార్పు కోరుతారు. అసెంబ్లీ ఎన్నికల తేదీ గడువు సమిపిస్తున్న కొద్ది చొప్పదండి నియోజకవర్గంలో కాంగ్రెసు పార్టీ ప్రచారంలో దూసుకు పోతూ రోజు,రోజుకు గ్రాఫ్ పెంచుకుంటుంది. ఇప్పటికే నియోజకవర్గం పరిధిలోని చొప్పదండి,రామడుగు,గంగాధర,బోయినిపెల్లి,మాల్యాల,కోడిమ్యాల మండలాల్లోని మండల కేంద్రాలు, మారుమూల పల్లెల్లో కాంగ్రెస్ అభ్యర్థి మేడిపల్లి సత్యం పర్యటించగా ప్రజలు,ముఖ్యంగా మహిళలు మంగళహారతులతో ఘన స్వాగతం పలుకి వీర తిలకం దిద్దుతూ అక్కున చేర్చుకుంటూ సత్యం అన్నను గెలిపించుకుంటామని భరోసా ఇస్తున్నారు. గడపగడపకు వెళ్లి ప్రజలను కలుస్తున్నారు. నియోజకవర్గం పరిధిలో కాంగ్రెస్ నాయకులతో కలిసి సత్యం ఎన్నికల ప్రచారం నిర్వహిస్తూ కాంగ్రెస్ పార్టీ ఆరు గ్యారంటీల అభయహస్తం గురించి ఓటర్లకు వివరిస్తూ ఆశీర్వాదం తీసుకుంటున్నారు. సత్యం ప్రచారానికి గ్రామాల్లో మహిళలు, పిల్లా పాపలతో భారీగా తరలివచ్చి బోనాలతో స్వాగతం పలికారు. గడిచిన పదేళ్ల పాలనలో బిఆర్ఎస్ ప్రభుత్వం, ఎమ్మెల్యే రవిశంకర్ ప్రజలకు ఇచ్చిన హామీలను నెరవేర్చలేదంటూ విమర్శిస్తూ నాకు అవకాశం ఇస్తే సంక్షేమ పథకాలు , నియోజకవర్గాన్ని అన్ని విధాలుగా అభివృద్ధి చేస్తానని చెబుతూ ప్రచారంలో ఇతర పార్టీల అభ్యర్థుల కంటే వేగంగా దూసుకుపోతున్నారు. 10 ఏళ్ళల్లో బి ఆర్ ఎస్ ప్రభుత్వం ప్రజలను నట్టేటా ముంచి రాష్ట్రాన్ని అప్పులపాలు చేసిందని, బి ఆర్ ఎస్ ఎమ్మెల్యే, నాయకులు చెప్పే మాటలు నమ్మి మోసపోకండంటూ ఓటర్లకు వివరిస్తూ తెలంగాణా ఇచ్చిన కాంగ్రెస్ పార్టీకి అవకాశం ఇవ్వాలని సత్యం కోరుతున్నారు. ఎమ్మెల్యేపై మళ్ళీ జాలి చూపించినట్లయితే మీరే గోస పడుతారని చెబుతూ, ఓడినా, గెలిచినా చొప్పదండి ప్రజలకు అందుబాటులో ఉంటున్నానని సత్యం వివరిస్తు ఈసారి ఆశీర్వదించి గెలిపించాలని ఓటర్లకు విజ్ఞప్తి చేస్తున్నారు. రైతులు, యువకులు, మహిళలు, నిరుద్యోగులు, బీసీ, మైనార్టీ, ఎస్టీ, వర్గాలకు సంక్షేమ పథకాలలో ప్రాధాన్యత ఇస్తూ ప్రతీ దళిత కుటుంబంలో దళిత బంధు వెలుగులు నింపుతామని చెబుతూ సత్యం ఓట్లు అభ్యర్థిస్తున్నారు. నియోజకవర్గంలోని ప్రధాన సమస్యలను ఒక్కొక్కటిగా పరిష్కరిస్తానని, విద్య, వైద్యం, ఇళ్ళు లేని పేదవారికి ఇళ్ళు, అర్హులందరికీ పింఛన్లు, కొత్తగా చేస్తున్న బీడీ కార్మికులకు పింఛన్లు, మహిళలకు 2500 ఆర్థిక భరోసా, వరికి మద్దతు ధరతో పాటు క్వింటాలుకు 500 బోనస్, ఇంటికి 200 యూనిట్ల వరకు ఉచిత విద్యుత్, 500 కే సిలిండర్ , మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం, విద్యార్థులకు ఉన్నత చదువుల కోసం 5 లక్షల సాయం, ఆరోగ్య భీమా వంటి పథకాలు కాంగ్రెసు అధికారంలోకి రాగానే అమలు చేస్తామన చెబుతూ ప్రచారంలో అన్ని వర్గాల ప్రజలనుండి ఆశీర్వాదం తీసుకుంటున్నారు.

# మహిళలకు బస్సు ఫ్రీ ప్రయాణం

**జయభేరి, శాలిగౌరారం :**

తెలంగాణ ఉద్యమ కారుని మాదిగ బిడ్డని చేయి జార్జి అడుస్తూ అడుగుతున్నా నాకు ఓటేయండి మీ బతుకులు మారుస్తా మందుల సామెల్. సుట్టపు సూపుగాగ వచ్చి నోడిని సాగనంపండి మన ఇంటి బిడ్డని కడుపులో పెట్టుకోండి ఊరు చూడడానికి వచ్చి గద్దలెక్క కోడి పిల్లలు తనకు పోతుంటే చూస్తూ ఉకుంటామా తరిమి కొడతం కదా ఇప్పుడు అదే పని చేయాలా నన్ను ఎమ్మెల్యేగా గెలిపిస్తే మీ రుణం తీర్చుకుంటా మీ కడుపులో బిడ్డ నేత మీ కాలికి పచ్చబొట్టునైత మందుల సామెల్. శాలిగౌరారం మండలం ఊట్కూరు గ్రామంలో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి మందుల సామేలు కి ఎన్నికల ప్రచారం. మందుల సామేలు కి ఊట్కూరు గ్రామస్తులు కోలాటంతో ఘన స్వాగతం పలికారు. మందుల సామెలు మాట్లాడుతూ.. ఊట్కూరు కు వందనం.. ఊట్కూరు పోరు బిడ్డలకు జోహార్లు మల్లారెడ్డికి జోహార్లు. బిఆర్ఎస్ హయాంలో బ్యాంక్ ల దోపిడీ చేశారు.. వారికి ప్రజలు బుద్ధి చెప్పాలి .రైతుల రుణాలను కాజేసిన బిఆర్ఎస్ నాయకులకు గ్రామస్తులంతా బుద్ధి చెప్పాలి. గ్రామాన్ని అభివృద్ధి చేస్తాను. ఆడబిడ్డ పెండ్లికి కళ్యాణ లక్ష్మితో పాటు తులం బంగారం కాంగ్రెస్ ప్రభుత్వం ఇస్తుంది. మహిళలకు బస్సు ఫ్రీ ప్రయాణం.. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రాగానే . రైతులకు 2 లక్షల రుణమాఫీ చేస్తుంది. ఇసుక బుగ్గుడు, భూములు కబ్జాలు పెట్టుడు స్మశాన వాటికలు కట్టడం







తప్ప అభివృద్ధి చేయలేదు. పేదల బతుకులు కాంగ్రెస్ పార్టీతోనే మారుతాయి. కాంగ్రెస్ పార్టీ తెలంగాణ ఉద్యమ కారుడికి టికెట్ ఇచ్చింది. ఈ ప్రాంత వాసిగా తెలంగాణ ఉద్యమాన్ని నిర్మించి తెలంగాణను సాధించాను. కాంగ్రెస్ పార్టీ ఆరు గ్యారెంటీలను అమలు చేస్తుంది. మహిళలకు నెలకు 2500 గ్యాస్ 500 రూపాయలు పింఛన్ 4000 రూపాయలతో పాటు అనేక సంక్షేమ కార్యక్రమాలను అమలు చేస్తుంది. తెలంగాణలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తుంది. తెలంగాణ ఇచ్చిన కాంగ్రెస్ పార్టీకి ప్రజలు అవకాశం ఇచ్చేందుకు సిద్ధంగా ఉన్నారు. కరెంట్ ఫ్రీ ...నిరుద్యోగులకు ఉద్యోగ అవకాశాలను కల్పిస్తాం. ఈ ప్రాంత బిడ్డను పోరాడే బిడ్డను మీకు నిత్యం. అందుబాటులో ఉండే మందుల సామేలు చెయ్యి గుర్తుపై ఓటు వేసి అత్యధిక మెజార్టీతో గెలిపించండి అభివృద్ధి చేస్తాను. ఊట్కూరు గ్రామ బిఆర్ ఎస్ ఎంపిటిసి యనాల లింగారెడ్డితో పాటు ముఖ్య బిఆర్ఎస్ నాయకులు వివిధ పార్టీలకు చెందిన నాయకులు పెద్ద ఎత్తున మందల సామేలు సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు, గ్రామ ముఖ్య కాంగ్రెస్ పార్టీ నాయకులు ప్రజాప్రతినిధులు వార్డ్ మెంబర్లు తదితరులు పాల్గొన్నారు.

# అభివృద్ధి కి ప్రణాళిక రూపొందిస్తాను

- భానుపురి విశ్వవిద్యాలయం ఏర్పాటు చేస్తాను
- ప్రభుత్వ డిగ్రీ కళాశాల ఏర్పాటు చేస్తాను
- సూర్యాపేట దోమల పేటగా మారింది
- అండర్ గ్రౌండ్ డ్రైయినేజీ నిర్మాణం చేస్తాను
- మంత్రి నాపై వ్యక్తి గత దూషణలు చేయడం మానుకోవాలి
- కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి, మాజి మంత్రి రాంరెడ్డి దామోదర్ రెడ్డి.



**జయభేరి, సూర్యాపేట :**

జగదీష్ రెడ్డి గత కొద్దిరోజుల నుండి తనపై చేస్తున్న వ్యక్తిగత విమర్శలు మానుకోవాలని కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి, మాజీ మంత్రి రాంరెడ్డి దామోదర్ రెడ్డి అన్నారు. సూర్యాపేట లోని తన నివాసంలో విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ తాను ఎమ్మెల్యే గా గెలిచిన తరువాత సూర్యాపేట అభివృద్ధి కి సమగ్రమైన ప్రణాళిక రూపొందిస్తానని అన్నారు. భానుపురి విశ్వవిద్యాలయం ఏర్పాటు చేస్తానని అన్నారు. సూర్యాపేట అభివృద్ధి కి కట్టుపడి వున్నట్లు చెప్పారు. తాను 2014 19 లో సూర్యాపేట ఎమ్మెల్యేగా పనిచేసిన సమయంలో 440 kV సబ్ స్టేషను, 132 kV , 32 kV సబ్ స్టేషను ల నిర్మాణం చేశానని, నూతన వ్యవసాయ మార్కెట్ నిర్మాణం, అవుట్ డోర్ స్టేడియం నిర్మాణం చేసినట్లు చెప్పారు. వైఎస్ రాజశేఖర్ రెడ్డి ముఖ్యమంత్రిగా వున్న సమయంలో ఎస్ ఆర్ ఎస్పి రెండవ దశ కాలువల నిర్మాణం చేపట్టినట్లు చెప్పారు. 1000 ట్రాన్స్ ఫార్మర్లు గ్రామాలలో ఏర్పాటు చేసినట్లు చెప్పారు. 250 km లమేర గ్రామాలలో రోడ్ల నిర్మాణం చేసినట్లు తెలిపారు. నియోజకవర్గం లో 25 వేల ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణం చేసినట్లు చెప్పారు. సూర్యాపేట పట్టణంలో ఇందిరమ్మ కాలనీ ఫేస్ 1,2,3 లలో ఐదువేల ఇళ్ల నిర్మాణం చేసినట్లు చెప్పారు. ప్రతి గ్రామంలో సిసి రోడ్ల నిర్మాణం, డ్రెయినేజీ ల నిర్మాణం చేపట్టినట్లు చెప్పారు. తాను ఎమ్మెల్యే గా గెలిచిన తరువాత సూర్యాపేట పట్టణంలోని మేధావులు, ప్రజా ప్రతినిధులతో కమిటీ వేసి సూర్యాపేట అభివృద్ధి కోసం ప్రణాళిక ఏర్పాటు చేస్తామని చెప్పారు. పట్టణంలో పలు రోడ్ల పరిస్థితి అధ్వాన్నంగా వుందని, అనేక రహదారుల నిర్మాణం చేస్తామని అన్నారు. సూర్యాపేట చుట్టూ రింగ్ రోడ్ నిర్మాణం చేస్తామని చెప్పారు. ప్రతి గ్రామంలో కమ్యూనిటీ హెల్త్ సెంటర్, మండలం లో కమ్యూనిటీ హెల్త్ సెంటర్ ఏర్పాటు చేస్తామని చెప్పారు. యువతకు స్కిల్ డెవలప్మెంట్ సెంటర్ లు ఏర్పాటు చేసి ఉద్యోగాలు ఇస్తామని, పోటి పరీక్షలు వ్రాయడానికి హైదరాబాదు వెళ్లకుండా సూర్యాపేట లోనే శిక్షణ కేంద్రం ఏర్పాటు చేస్తామని అన్నారు. వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలు పెంచడంతో పాటు వరితో తయారయ్యే ఉత్పత్తుల పరిశ్రమలు ఏర్పాటు చేస్తామని, పత్తి ఎక్కువగా పండుతుంది కాబట్టి టెక్స్ టైల్స్ పరిశ్రమలు ఏర్పాటు చేస్తామని చెప్పారు. కాంగ్రెస్ పార్టీ పేదలకు అమలుచేసే ఆరు గ్యారంటీ పథకాలు అమలు చేస్తామని అన్నారు. సూర్యాపేట దోమలపేట గా మారిందని, ప్రజలు ఇబ్బందులు పడుతున్నారని, దోమలతో అనారోగ్యం పాలవుతున్నారని, తాను గెలిచిన తరువాత అండర్ గ్రౌండ్ నిర్మాణం చేస్తానని చెప్పారు.

# కాంగ్రెస్ అధికారంలోకి రాగానే 2 లక్షల ఉద్యోగాలు భర్తీ



- నిరుద్యోగ యువత మోసం చేసిన బి.ఆర్.ఎస్ ప్రభుత్వం..
- మార్పు కావాలి.. కాంగ్రెస్ రావాలి
- టి పి సి సి రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ జాయింట్ సెక్రెటరీ ఎండి అజీజ్ పాషా మాట్లాడుతూ..
- ఉత్తమ్ గెలుపు కొరకు ఇంటింటా ప్రచారం
- బూత్ నెంబర్ 223 లో దూసుకుపోతున్న కాంగ్రెస్ ప్రచారం

**జయభేరి, హుజూర్నగర్ :**

టి పి సి సి రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ జాయింట్ సెక్రెటరీ ఎండి.అజీజ్ పాషా ఆధ్వర్యంలో బూత్ నెంబర్ 223 లో విస్తృత ప్రచార కార్యక్రమంలో.. నిరుద్యోగ యువతను మోసం చేసిన బి.ఆర్.ఎస్ ప్రభుత్వాన్ని ఈ ఎన్నికల్లో బొంద పెట్టాలని ఈ సందర్భంగా ఓటర్లకు విజ్ఞప్తి చేశారు.

సోమవారం గడపగడపకు ఆరు గ్యారెంటీ ల పథకంతో హుజూర్నగర్ అసెంబ్లీ అభ్యర్థిగా పోటీ చేస్తున్న ఎన్ ఉత్తమ్ కుమార్ రెడ్డిని భారీ మెజార్టీతో గెలిపించాలని నమూనా బ్యాలెట్ ఓటర్లకు చూపిస్తూ కాంగ్రెస్ పార్టీ ప్రవేశపెట్టిన 6 గ్యారంటీల పథకాలను ప్రతి ఓటర్ కు తెలియజేస్తూ కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రాగానే.. ముఖ్యంగా ప్రతి ఏటా నిరుద్యోగ యువత కోసం జాబ్ క్యాలెండర్ విడుదల రాష్ట్రంలో ఖాళీగా ఉన్న రెండు లక్షల ఉద్యోగాలు కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రాగానే భర్తీ చేయటం జరుగుతుందని, ఇల్లు లేని వారికి ఇందిరమ్మ ఇల్లు నిర్మాణం చేపడతామని ఇంటి స్థలము తో పాటు ఐదు లక్షలు మంజూరు. అలాగే పింఛన్లు 4000 రూపాయలు, ప్రతి మహిళ కు బ్యాంకు ఖాతాలో నెలకు 2500 రూపాయలు జమ చేయడం జరుగుతుందని, మరియు 500 కే గ్యాస్ సిలిండర్, ప్రతి ఇంటికి 200 యూనిట్ల విద్యుత్ చార్జీలు ఉచితమని,రైతుకు రైతు కూలీలకు భీమా సౌకర్యాలు ,యువ వికాసం ద్వారా చదువుకుని విద్యార్థులకు ఐదు లక్షల విద్యా భరోసా కార్డులు తెలంగాణ ఇంటర్నేషనల్ స్కూల్లో ప్రతి మండలంలో ఏర్పాటు చేయడం జరుగుతుందని.

ఈ కార్యక్రమాన్ని ఎండి అజీజ్ పాషా మాట్లాడారు ఉత్తమ్ ని ప్రజలందరూ దీవించి భారీ మెజార్టీతో గెలిపించాలని ఓటర్ మహాశయులకు విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ బూత్ కమిటీ సభ్యులు కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు, చక్రాల సురేష్, ఎస్.కె మోహిన్, చక్రాల నరసింహారావు, ఎండి.రఫ్ బాబా, నాగేంద్ర, సాయి, నితిన్ కుమార్, సాత్విక, డిన్ను నాగమణి, శశి కుమారి, సింగం మౌనిక, పద్మ, స్వాతి, జై లక్ష్మి, త్రివేణి, లింగమ్మ, లక్ష్మి, జరీనా, ధనలక్ష్మి, మాణిక్యమ్మ తదితరు మహిళలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# 15 వేలు ఇస్తాం

**జయభేరి, హైదరాబాద్, నవంబర్ 27:**

'రైతుబంధు' నిధుల విడుదలకు ఈసీ అనుమతి వెనక్కు తీసుకున్న నేపథ్యంలో టీపీసీసీ చీఫ్ రేవంత్ రెడ్డి స్పందించారు. ఈసీ నిర్ణయాన్ని స్వాగతిస్తూ ట్వీట్ చేశారు. 'రైతుబంధుతో ఓట్లు దండుకోవాలన్న దురాశ, ఆత్రుత, అహంకారం తప్ప నిజంగా రైతులకు మేలు చేయాలని ఉద్దేశం మామ, అల్లుళ్లకు లేదు. మంత్రి హరీష్ రావు వ్యాఖ్యల కారణంగానే రైతుబంధుకు ఇచ్చిన అనుమతి వెనక్కు తీసుకుంటున్నట్లు ఈసీ ఆదేశాలివ్వడం దీనికి నిదర్శనం. ఈ ద్రోహులను ఇంటికి పంపితే తప్ప తెలంగాణలో రైతులకు న్యాయం జరగదు. రైతులు ఆందోళన చెందొద్దు. 10 రోజుల్లో కాంగ్రెస్ రాగానే రూ.15 వేల రైతు భరోసా అన్నదాతల ఖాతాల్లో జమ చేస్తాం.' అని పేర్కొన్నారు.రైతుబంధు కింద తెలంగాణ ప్రభుత్వం ఏటా పెట్టుబడి సాయంగా ఒక్కో సీజన్కు ఎకరానికి రూ.5 వేల చొప్పున 2 సీజన్లకు మొత్తం రూ.10 వేలను రైతుల ఖాతాల్లో నేరుగా జమ చేస్తోంది. వానాకాలంతో పాటు యాసంగి సీజన్ ఆరంభానికి ముందే నిధులు విడుదల చేయడం ఆనవాయితీ. అయితే, ఈసారి శాసనసభ ఎన్నికల దృష్ట్యా కోడ్ అమల్లోకి రావడంతో ప్రభుత్వం నుంచి యాసంగి సీజన్కు నిధుల జమ జరగలేదు. ఇది కొనసాగుతోన్న పథకమని, దీనికి కోడ్ వర్తించదని, నిధుల విడుదలకు అనుమతించాలని ప్రభుత్వం గత నెలలో ఈసీని కోరుతూ లేఖ రాసింది. దీన్ని పరిశీలించిన ఈసీ నిధుల జమకు అనుమతించింది. ఈ నెల 28 లోపు రైతుబంధు పంపిణీ చేసేందుకు ఇటీవల ప్రభుత్వానికి అనుమతిస్తూ ఉత్తర్వులు జారీ చేసింది. ఈ క్రమంలో 28న 70 లక్షల మంది రైతుల ఖాతాల్లో సుమారు రూ.7 వేల కోట్లు విడుదల చేసేందుకు సర్కారు చర్యలు చేపట్టింది. అయితే, ఎన్నికల ప్రచారంలో భాగంగా మంత్రి హరీష్ రావు తన ప్రసంగంలో రైతుబంధు నిధుల విడుదలకు సంబంధించి ప్రస్తావించారు. 'మీరు సోమవారం టీ తాగే సమయానికి టింగ్ టింగ్ టింగ్ అంటూ రైతుల ఫోన్లకు నిధులు జమ అయినట్లు మెసేజ్ లు వస్తాయి.' అని అన్నారు. కాగా, సోమవారం గురునానక్ జయంతి సందర్భంగా దేశవ్యాప్తంగా బ్యాంకులకు సెలవు ఉంది. కానీ, హరీష్ రావు సోమవారమే డబ్బులు పడతాయని ప్రకటించారు. అటు నవంబర్ 30న పోలింగ్ కాగా, ఇప్పుడు రైతుబంధుకు అనుమతులు ఏంటీ.? అనే ఫిర్యాదులు ఈసీకి వెళ్లాయని తెలుస్తోంది. వీటిని పరిశీలించిన ఎన్నికల సంఘం హరీష్ రావు వ్యాఖ్యలను, పత్రికల్లో వచ్చిన కథనాలను పరిశీలించి నిబంధనలు ఉల్లంఘించారని నిధుల విడుదలకు ఇచ్చిన అనుమతిని వెనక్కు తీసుకుంటున్నట్లు ప్రకటించింది.



# గువ్వలపై కాంగ్రెస్ కక్షా రాజకీయం

## ఎన్ని దాడులు చేసినా అదరడు.. బెదరడు.. అభివృద్ధి చేస్తున్నందుకే ఈ అడ్డంకులు

## మూడోసారి గువ్వల గెలుపును ఎవ్వరూ ఆపలేరు

రాజకీయాల్లో గెలుపు ఓటములు చాలా సహజం. ఓడిన నేతలు ప్రజాతీర్పునువిశ్వసించిప్రజలకుచేరువవుతారు. తప్పుఒప్పులను తెలుసుకొని, పైఫల్యాలను బేరీజు వేసుకొని ఎందుకు ఓడిపోయామో తెలుసుకుంటారు. అలాంటి వారు నిజమైననేతలు. కానీ ఓటమిని జీర్ణించుకోలేక ప్రజా తీర్పుతో గెలిచిన ఎమ్మెల్యేపై తిరుగబడితే అలాంటి మాజీ ఎమ్మెల్యేను ఏమనాలి. ఒకటి కాదు.. రెండు కాదు... దాదాపు 10సార్లకు పై అధికార పార్టీ ఎమ్మెల్యేపై దాడులు చేశారంటే అలాంటి అచ్చంపేట కాంగ్రెస్ పార్టీ తీరు ఎలా ఉందో ఇట్టే తెలిసిపోతోంది. అచ్చంపేట ఎమ్మెల్యే గువ్వల బాలరాజుపై, ప్రత్యర్థి ఎమ్మెల్యే వంశీ ఇటీవలనే కాకుండా గతంలోఎన్నోసార్లు దాడులు చేయించారు. రెడ్డి వర్గంఅండతో రెచ్చిపోయి దాడులకుతెగబడ్డారు. అయినా గువ్వలఅదరలేదు, బెదరలేదు.

### ఓటమిని జీర్ణించుకోలేక గువ్వలపై రాళ్ల దాడి

ఇప్పటికే రెండుసార్లు తిరుగులేని మెజార్టీ తో గెలిచిన గువ్వల బాలరాజు.. మూడోసారి గెలిచే అవకాశాలు ఉండటంతోనే గులాబీ బాస్ కేసీఆర్ . టికెట్ కేటాయించారు. ఎప్పుడైతేబీఆర్ఎస్ టికెట్ ఖరారు అయ్యిందో, ఆరోజే గువ్వల గెలుపు దాదాపుగా ఖాయమైంది. అచ్చంపేట వార్ వన్ సైడ్ కావడంతోనే ప్రత్యర్థి పార్టీలకు బెదిరింపులు, దాడులకు పాల్పడే చర్యలకు దిగాయి. గువ్వలను అడ్డుకొని గెలుపు అవకాశాలను దెబ్బతీయాలని భావించాయి. అందులో భాగంగా ఈ నెల నవంబర్ లోనే బాలరాజుపై కాంగ్రెస్ అభ్యర్థి వంశీకృష్ణ మరియు అతని వర్గీయులు రాళ్లతో దాడి చేసింది. బాలరాజకు తీవ్ర గాయాలు అయ్యాయి. బాలరాజును చికిత్స కోసం ఆస్పత్రికి తరలించారు.

గువ్వల బాలరాజు దవడ భాగంలో గాయం అవ్వడంతో ఆయనకు అపోలో వైద్యులు చికిత్స అందించాల్సిన పరిస్థితులు నెలకొన్నాయి. ఈ ఘటనలో డ్రైవర్, కెమెరామెన్ కు తీవ్ర గాయాలు అయ్యాయి.

### అనేక దాడులు గువ్వలపైనే.. ఇవిగోఘటనలు

- మన్ననూర్ లో అంబేద్కర్ విగ్రహానికి దండ వేయనీయకుండా వంశీకృష్ణ తన గుండాలతో దాడి చేయించారు.
- అమ్రాబాద్ మండల కేంద్రంలో అంబేద్కర్ జయంతి, వర్ధంతి కార్యక్రమాలకు రాకుండా దాడులు చేస్తున్నారు.
- పవిత్రమైన రాయలగండి శ్రీలక్ష్మీ చెన్నవస్వామి దేవాలయంలో పూజలు చేయకుండా గువ్వల, ఆయన సతీమణి అమలపై దాడి చేయించి అడ్డుకున్నారు.
- పదర మండలం రాయలగండిచెన్నకేశవస్వామి ఆలయంలో గువ్వల పూజలు చేస్తే గుడి అపవిత్రమైందని గుడిని కడిగించి శుద్ధి చేయించి, తన నిజమైన కుళ్లు, కుటిల బుద్ధిని చాటుకున్నారు. దీని వల్ల ప్రజలు ఆయన్ను అసహ్యించుకున్నారు.
- అమ్రాబాద్ మండలం వటువర్లపల్లిలో అంబేద్కర్ విగ్రహావిష్కరణ సభలో గొడవ చేయించి స్టేజీపైనే గువ్వలను అవమానించి దాడులకు పురిగొల్పారు.
- గువ్వల సతీమణి అమల గ్రామాల్లోని మహిళలతో సన్నిహితంగా ఉండి వివిధ కార్యక్రమాల్లో చురుగ్గా పాల్గొంటుంటే తట్టుకోలేక ఉప్పునుంతల మండలం పెనిమిళ్లలో మాట్లాడుతుంటే గ్రామస్తుల సమక్షంలో కరెంట్ తొలగించి మైక్ లాక్కొని దాడికి పూనుకున్నారు.
- అమ్రాబాద్ మండలం మాచారంలో గువ్వల కార్యకర్త ఇంటి వద్ద మాట్లాడుతుంటే గువ్వల కారుకు అడ్డువచ్చి దాడి చేయించారు.



### కాంగ్రెస్ లో ప్రవహించేది రెడ్డి రక్తమే

మొదట్నినుంచి కాంగ్రెస్ అభ్యర్థి దళితుడు అయినప్పటికీ, అయన వెంట ఉండేది మాత్రం రెడ్డిలే. ఆయన అండ, దండ గా ఉండేదే అగ్రకులస్తులే. వాళ్ల సాహకారంతో దాడులు చేస్తున్నాడని బీఆర్ఎస్ నాయకులు ఎన్నోసార్లు ఆరోపించారు. పేరుకే కాంగ్రెస్ పార్టీ.. అందులో ప్రవహించేది రెడ్డి రక్తమని బహిరంగమేనని నాయకులు మండిపడుతున్నారు. ఈ ఎన్నికల్లో కూడా కాంగ్రెస్ అభ్యర్థి వెంట అగ్రకులాలే వారు ఉన్నారు. వాళ్లంతా గువ్వలను టార్గెట్ చేసుకొని ఓటమికి వ్యూహాలు రచిస్తున్నారు. అయితే ఇవేమీ పట్టించుకోని గువ్వల రాజు ప్రచారమే లక్ష్యంగా చేసుకొని జనాల్లోకి దూసుకెళ్తున్నారు. అడుగడుగునా ప్రజాబలం కూడగట్టుకుంటున్నారు. ఎవరెన్ని అడ్డంకులు క్రియేట్ చేసినా ముందుకు సాగుతున్నారు.

## బాలరాజన్న ప్రచారానికి కదిలిన లింగాల ప్రజానీకం

- గ్రామంలో భారీ ఎత్తున కొనసాగిన రోడ్ షో
- పార్టీ శ్రేణుల డ్యాన్సులు, కోలాటాలు వేస్తూ ఘనస్వాగతం పలికిన మహిళలు
- రూ.2300 కోట్లతో అచ్చంపేట లిఫ్ట్ ఇరిగేషన్ ప్రాజెక్టుల ద్వారా అచ్చంపేట ప్రాంతానికి సాగునీరు
- 24గంటల ఉచిత కరెంట్ ఇస్తున్న మన ప్రభుత్వం, కాంగ్రెస్ పార్టీ వస్తె 3గంటలే ఇస్తామనడం ఆ పార్టీ రైతుల వ్యతిరేక ద్రోహి పార్టీ



ఎన్నికల ప్రచారంలో భాగంగా నేడు లింగాల మండల కేంద్రంలో నాయకులు పార్టీ శ్రేణులు అభిమానుల మధ్య భారీ రోడ్ షో, ప్రచారం నిర్వహించిన అచ్చంపేట అసెంబ్లీ బీఆర్ఎస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి డాక్టర్ గువ్వల బాలరాజు. లింగాల మండల కేంద్రానికి వచ్చిన సందర్భంగా డాక్టర్ గువ్వల బాలరాజు కి అభిమానులు, పార్టీ శ్రేణులు ఘన స్వాగతం పలుకుతూ జయహో జిబిఆర్ హ్యాట్రిక్ విజయం మనదే అంటూ హోరెత్తించారు. నవంబర్ 30న జరిగే అసెంబ్లీ ఎన్నికల్లో కారు గుర్తుకు ఓటేసి తనను ఆశీర్వదించి గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో పార్టీ సీనియర్ నాయకులు మాకం తిరుపతయ్య, కేటి తిరుపతయ్య, మండల పార్టీ అధ్యక్షుడు సుధీర్ గౌడ్, PACS ఛైర్మెన్ ఆనంద్ రెడ్డి, లింగాల మేజర్ గ్రామపంచాయితీ సర్పంచ్ కోనేటి తిరుపతయ్య, స్థానిక నాయకులు ప్రజాప్రతినిధులు, కార్యకర్తలు, పార్టీ శ్రేణులు, గ్రామస్థులు పాల్గొన్నారు.





## రైతు బంధుకు బ్రేక్

రైతు బంధుకు ఆపించి రైతుల నోటి కాడి బువ్వను దూరం ఎత్తిగోట్టినటు అయిందని రైతులు ఈ స్కాంగ్రెస్ పార్టీకి మా శాపాలు తగులుతోందన్ని వాపోయారు. ఎన్నికల కమిషన్ రైతుబంధుకు క్లియరెన్స్ ఇవ్వడంతో " న్యాయం, ధర్మం గెలిచినట్టు సంబరపడ్డమన్నారు.
బిడ్డ ఎన్ని రోజులు ఆపుతర్రా మీరు..?
వచ్చే నెల 3వ తేదీన హ్యాట్రిక్ తో మళ్ళీ మా రైతు బాందవుడు కేసీఆర్ గారు గెలుస్తాడు. మళ్లీ మా ఫోన్లకు టింగు టింగు అని మెసేజ్ వస్తుంది. మా రైతు బంధు డబ్బులు మాకోస్తాయి. ఈలోగా మిమ్మల్ని బొంద పెట్టడమే మా పని అని తెలంగాణ రైతులు కాంగ్రెస్ పార్టీపై మండిపడ్డారు. రైతుబంధుకు స్కాంగ్రెస్ పార్టీ ఫిర్యాదు చేయడంతో రైతుబంధు ఆగిపోయిందని శాపనార్థాలు పెట్టారు తిరుమలగిరి బిఆర్ఎస్ సోషల్ మీడియా ముడావత్ రమేష్ నాయక్.







Printed and Published & Owned by MOTHE RAGHU THIRUPATHI REDDY, Printed at DOLPHIN GRAPHICS, #24-88/1, L.N. Colony, IDA Uppal, Hyderabad, Medchal-Malkajgiri, telangana-500039.
Publishedat # 2-20-2/71/C, Ganesh Nagar, Uppal, Hydrebad, Medchal-Malkajgiri-500039. Editor: M. R. Thirupathi Reddy. Cell: 9391 544 889 RNI No: TELTEL12264. email: jayabherinews@gmail.com, www.jayabheridaily.com